RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: HYDERABAD | సంపుటి: 10 | సంచిక: 185 | మంగళవారం, 28 జనవరి, 2025 | ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ | అసోసియేట్ ఎడిటర్: కే రాజేంద్ర ప్రసాద్ | పేజీలు: 08 వెల: 2 రూ/-

ఈ సిపాయిలు తీసుకొచ్చిన పెట్టుబడులను చూసి..

## మనకు అజీర్తి అయిందట

- నీవు పెట్టబడులు తెస్తే అందరికంటే ఎక్కువగా సంతోషపడుతాం
- రూ. లక్షా 78 వేల కోట్లు అని బిల్డప్ ఇచ్చుడు కాదు.. 2024లో ఇట్లనే చెప్పారు..
- రేవంత్ ఏడాది పాలనలో 12 వేల ఉద్యోగాలు కూడా భర్తీ చేయలేదు : కేటీఆర్
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్

ఈ సిపాయిలు తీసుకొచ్చిన పెట్టుబడులను చూసి మనకు అజీర్తి అయిందట.. మనం ఈనో తాగాలట అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెసోళ్లు పెట్టిన హెూర్డింగ్‌లను చూసి ఏడ్వాలో.. నవ్వాలో అర్థం కావడం లేదు అని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్వీ క్యాలెండర్ ఆవిష్కరణ అనంతరం కేటీఆర్ ప్రసంగించారు. రేవంత్ రెడ్డి నువ్వు తెలంగాణ ఉద్యమంలో -



## ప్రధాని మోదీకి పేద ప్రజల కంటే 'వారే' ముఖ్యం

- లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ
- అదానీ, అంబానీ లాంటి వాళ్లకు దేశ సంపదను దోచి పెడుతోన్నారు
- రాజ్యాంగం లేకుంటే దేశంలో ఎవరు మిగలరు
- రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్‌ను మోదీ ప్రభుత్వం అవమానిస్తోంది

## ఖాతాల్లో రైతుభరోసా

- రైతుభరోసా డబ్బుల జమ కొనసాగుతోందన్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- తొలివిడతలో మండలానికో గ్రామంలో సొమ్ము విడుదల చేశామని వెల్లడించిన మంత్రి
- రాష్ట్రంలో 4,41,911 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో 593 కోట్ల రూపాయలు జమ
- అర్హులైన ప్రతిరైతుకూ రైతుభరోసా జమచేస్తాం
- వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయభరోసా నిధుల జమకూడా కొనసాగుతుంది



హైదరాబాద్

అర్హులైన రైతుల ఖాతాల్లో రైతుభరోసా డబ్బులను జమ చేసే ప్రక్రియ కొనసాగుతుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. తొలివిడతలో భాగంగా మండలానికొక గ్రామంలో రైతుభరోసా సొమ్మును విడుదల చేసినట్లుగా వివరించారు. రాష్ట్రంలో 4,41,911 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో నేడు 593 కోట్ల రూపాయలు జమ అయ్యాయని తుమ్మల వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా జనవరి 26న రైతుభరోసా పథకం ప్రారంభమైందని తెలిపారు. సాగు చేస్తున్న ప్రతి ఎకరానికి రూ. 6000 చొప్పున అర్హులైన ప్రతి రైతుకు రైతు భరోసా పథకాన్ని వర్తింపచేస్తామన్నారు రైతు భరోసా పథకం నిధులు జిల్లాలో ప్రతి మండలానికి ఒకో గ్రామం చొప్పున మొదట విడుదల చేయడం జరిగిందని మంత్రి తుమ్మల వెల్లడించారు. విడుదల చేసిన నిధులు ఈ రోజు రైతుల అకౌంట్లలో జమ చేసినట్లుగా ఆయన వివరించారు. రైతు భరోసా నిధుల విడుదల రెవెన్యూ గ్రామాల వారీగా జరుగుతుంది కనుక కొన్ని జిల్లాలలో మండలానికి ఒకటి కంటే ఎక్కువ

## వక్ఫ్ సవరణల బిల్లుకు జేపీసీ ఆమోదం

- ఎన్డీయే ప్రతిపాదించిన 14 సవరణలకు ఆమోదం
- విపక్షాలు సూచించిన మార్పులకు తిరస్కరణ
- "మొత్తం 44 సవరణలు చర్చకు వచ్చాయి
- సభ్యులందరిని సవరణలు సూచించాల్సిందిగా కోరాం
- 6 నెలలపాటు సమగ్ర చర్చ జరిపాం
- జేపీసీ కమిటీ చైర్మన్ జగదాంబికా పాల్ ఆ వివరాలు వెల్లడి



## బిజెపి అధ్యక్షుడిగా ఈటల రాజేందర్!

- ఈటెల రాజేందర్‌కు రాష్ట్ర బీజేపీ పగ్గాలు అప్పజెప్పాలని ఢిల్లీ పెద్దలు ఫిక్స్ అయ్యారంట..
- బీసీ ముఖ్యమంత్రి నినాదం కలిసి రాకపోయినా ఆ వర్గాన్ని ఓన్ చేసుకోవడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు కనిపిస్తుంది
- తాజాగా కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలతో ఈటల నియామకం దాదాపు కన్ఫామ్ అయినట్లే



హైదరాబాద్

తెలంగాణలలో బీజేపీ బీసీ మంత్రాన్నే నమ్ముకుంది గత ఎన్నికల్లో బీసీ ముఖ్యమంత్రి నినాదం కలిసి రాకపోయినా ఆ వర్గాన్ని ఓన్ చేసుకోవడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు కనిపిస్తుంది. అందులో భాగంగా ఈటెల రాజేందర్‌కు రాష్ట్ర బీజేపీ పగ్గాలు అప్పజెప్పాలని ఢిల్లీ పెద్దలు ఫిక్స్ అయ్యారంట.. ప్రస్తుతం ప్రెసిడెంట్ పదవి కోసం పోటీ పడుతున్న వారితో పోలిస్తే ఈటల బెటర్ అని కాషాయ పెద్దలుభావిస్తున్నారంట. అధ్యక్షుడు కావడానికి ఆర్ఎస్ ఎస్ బ్యాక్ గ్రౌండ్

## రాజ్యాంగాన్ని మార్చాడానికి మోదీ ప్రయత్నం

- బీజేపీ అంటే బ్రిటిష్ జనతా పార్టీ
- "జై బాపు, జై భీమ్, జై సంవిధాన్" ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- రాజ్యాంగ పరిరక్షణకు రాహుల్ గాంధీతో కలిసి మనం ఈ పోరాటం చేస్తున్నాం
- ఇది ఎన్నికల ర్యాలీ కాదు.. ఇది ఒక యుద్ధం
- ప్రధానిగా మోదీ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి రాజ్యాంగాన్ని మార్చేందుకు ప్రయత్నిస్తున్నారు
- రాహుల్ గాంధీ ఈ విషయాన్ని ముందుగానే గుర్తించి రాజ్యాంగ పరిరక్షణకు పోరాడుతున్నారు



ఇండోర్

మధ్యప్రదేశ్ లోని ఇండోర్ లో జాతీయ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "జై బాపు, జై భీమ్, జై సంవిధాన్" ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. రాజ్యాంగ పరిరక్షణకు రాహుల్ గాంధీ తో కలిసి మనం ఈ పోరాటం చేస్తున్నాం. ఇది ఎన్నికల ర్యాలీ కాదు? ఇది ఒక యుద్ధం. ఈ యుద్ధం రాజ్యాంగ పరిరక్షణ కోసం పోరాడేవారికి, రాజ్యాంగాన్ని మార్చాలనుకునేవారికి మధ్య జరుగుతోంది. ప్రధానిగా మోదీ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి రాజ్యాంగాన్ని మార్చేందుకు ప్రయత్నిస్తున్నారు. రాహుల్ గాంధీ ఈ విషయాన్ని ముందుగానే గుర్తించి రాజ్యాంగ పరిరక్షణకు పోరాడుతున్నారు. గజనీ మహమ్మద్ హిందుస్తాన్ ను దోచుకోవడానికి ప్రయత్నించినట్లు, రాజ్యాంగాన్ని మార్చాలని మోదీ ప్రయత్నిస్తున్నారు.కానీ ఆయన ప్రయత్నం ఫలించడంలేదు.జ ఎందుకంటే ఆనాడు బ్రిటిషర్ల నుంచి మహాత్మా గాంధీ దేశాన్ని రక్షించినట్లు. భారతీయ జనతాపార్టీ పేరుతో చలామణి అవుతున్న బ్రిటిష్ జనతా పార్టీని ఎదుర్కొనేందుకు రాహుల్ గాంధీ నిలబడ్డారు. ఈ పయుద్ధంలో మనమంతా రాహుల్ గాంధీతో కలసి నడవాలి. రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు మనమంతా కలిసికట్టుగా పోరాడాలని అన్నారు.



## వాటి జోలికి వస్తే.. జాగ్రత్త

- మీ పథకాలకు ఏ పేరైనా పెట్టుకోండి..
- కేంద్ర సంక్షేమ పథకాల పేర్లను మార్చితే ఊరుకునేది లేదు
- ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, గరీబ్ కళ్యాణ్ యోజన వంటి పథకాలను రాష్ట్ర ప్రభుత్వ ప్రమేయం లేకుండా కేంద్రమే నేరుగా ప్రజలకే అందిస్తుంది
- సంక్షేమ పథకాల అమలు విషయంలో పేదలకు ఎట్టి పరిస్థితిల్లోనూ తాము అన్యాయం చేయబోమని స్పష్టం
- 6 గ్యారంటీలపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదు
- కేంద్రమంత్రి బండి సంజయ్ మరోసారి సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్

కేంద్రమంత్రి బండి సంజయ్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. కేంద్ర సంక్షేమ పథకాల పేర్లను మార్చితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, గరీబ్ కళ్యాణ్ యోజన వంటి పథకాలను రాష్ట్ర ప్రభుత్వ ప్రమేయం లేకుండా కేంద్రమే

తెలంగాణ సేన


# వాటి జోలికి వస్తే.. జాగ్రత్త

-మొదటిపేజీ తరువాయి

నేరుగా ప్రజలకే అందిస్తుందన్నారు. పరిస్థితి అంత వరకు తీసుకురావొద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు. సంక్షేమ పథకాల అమలు విషయంలో పేదలకు ఎట్టి పరిస్థితిల్లోనూ తాము అన్యాయం చేయబోమని స్పష్టం చేశారు. ప్రజలందరికీ ఉచితంగా బియ్యం కేంద్రమే ఇస్తోంది కదా... గరీబ్ కళ్యాణ్ యోజన అని పేరు పెడితే తప్పేంది? ప్రధాని ఫోటో ఎందుకు పెట్టరు అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వ నిధులతో ఖర్చయ్యే సంక్షేమ పథకాలకు ఎవరి పేరు పెట్టుకున్నా తమకు అభ్యంతరం లేదని.. కాంగ్రెస్‌కు నచ్చితే ఒసామా బిన్ లాడెన్, దావూద్ ఇబ్రహీం పేర్లు పెట్టుకున్నా అభ్యంతరం లేదంటూ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి అభివృద్ధిపై చిత్తశుద్ధి లేదని విమర్శించారు. అభివృద్ధి విషయంలో కేంద్రం పూర్తిగా సహకరిస్తోందన్నారు. గత 10 ఏళ్లలో రూ.12 లక్షల కోట్లకుపైగా కేంద్రం ఖర్చు చేసిందని తెలిపారు. గ్రామాల్లో జరిగిన అభివృద్ధి అంతా కేంద్ర నిధులతోనే అని స్పష్టం చేశారు. రైతు భరోసా, కమ్యూనిటీ హాల్, స్మశాన వాటిక, వీధి దీపాలు, రోడ్ల పైసలన్నీ కేంద్ర ప్రభుత్వానివే అని చెప్పుకొచ్చారు. ఆరు గ్యారంటీలపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేనేలేదన్నారు.

**ఇంత దుర్మార్గమా?**

"మండలానికి ఒక గ్రామంలోనే నాలుగు పథకాలకు ఎంపిక చేసి లబ్ది చేయడమేంది? మిగిలిన గ్రామాల ప్రజలు కాంగ్రెస్‌కు ఓట్లేయలేదా? రాష్ట్ర ప్రజలకు ఇంత దుర్మార్గంగా చీటింగ్ చేస్తారా? రాష్ట్ర ప్రజలందరికీ లబ్ది చేకూరుస్తామని చెప్పి మండలానికి ఒక గ్రామానికి లబ్ది చేకూర్చడం నీచం. కాంగ్రెస్ నేతల జేబుల నుంచి రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు ఖర్చు చేస్తున్నారా? లేక పాకిస్తాన్..బంగ్లాదేశ్ నుంచి తెచ్చి ఖర్చు చేస్తున్నారా? ప్రజలు కట్టిన పన్నులతోనే కేంద్రమైనా,



రాష్ట్రమైనా ఖర్చు చేస్తోంది కదా? గతంలో పీఎం ఆవాస్ యోజన పేరుతో 2 లక్షల 40 వేల ఇండ్లను కేంద్రం మంజూరు చేస్తే... కేసీఆర్ ఒక్క ఇల్లు కట్టకుండా ప్రజలను రోడ్డున పడేసింది నిజం కాదా? డబుల్ బెడ్రూం ఇండ్ల పేరుతో ప్రజలను మభ్యపెట్టి మోసం చేసింది నిజం కాదా?" అంటూ ప్రశ్నలు కురిపించారు.

**గద్దర్‌కు ఎట్లా ఇస్తారు..**

పద్మ అవార్డులపై కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. గద్దర్‌కు ఏ ప్రాతిపదికన పద్మశ్రీ ఇవ్వాలంటూ ఆగ్రహంతో ప్రశ్నించారాయన. గద్దర్ భావజాలం ఏంటో అందరికీ తెలుసన్నారు. ఎన్‌కౌంటర్ల పేరుతో పోలీసుల్ని హత్య చేయించారని.. మర్డర్ చేయించినవారికి అనుకూలంగా పాటలు పాడారు.. వందల మంది బీజేపీ కార్యకర్తలను మర్డర్ చేయించారంటూ ఆరోపణలు చేశారు బండి సంజయ్. హైదరాబాద్ నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. కేంద్ర సంక్షేమ పథకాల పేర్లు మార్చితే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన, గరీబ్ కళ్యాణ్ యోజన వంటి పథకాలను రాష్ట్ర ప్రభుత్వ ప్రమేయం లేకుండా.. కేంద్రమే నేరుగా ప్రజలకే అందిస్తుందిని వెల్లడించారు. పరిస్థితి అంతవరకు తీసుకురావొద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సంక్షేమ పథకాల అమలు విషయంలో పేదలకు ఎట్టి పరిస్థితిల్లోనూ మేం అన్యాయం చేయబోమనని పేర్కొన్నారు. ప్రజలందరికీ ఉచితంగా బియ్యం కేంద్రమే ఇస్తోంది కదా.. గరీబ్ కళ్యాణ్ యోజన అని పేరు పెడితే తప్పేంది? ప్రధాని ఫోటో ఎందుకు పెట్టరు అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు.రాష్ట్ర ప్రభుత్వ నిధులతో ఖర్చయ్యే సంక్షేమ పథకాలకు ఎవరి పేరు పెట్టుకున్నా తమకు అభ్యంతరం లేదన్నారు. కాంగ్రెస్‌కు నచ్చితే ఒసామా బిన్ లాడెన్, దావూద్ ఇబ్రహీం పేర్లు పెట్టుకున్నా మాకు అభ్యంతరం లేదంటూ సెటైరికల్ కామెంట్స్ చేశారు. అభివృద్ధి విషయంలో కేంద్రం పూర్తిగా సహకరిస్తోందని తెలిపారు. గత 10 ఏళ్లలో రూ.12 లక్షల కోట్లకుపైగా కేంద్రం ఖర్చు చేసిందన్నారు. గ్రామాల్లో జరిగిన అభివృద్ధి అంతా కేంద్ర నిధులతోనే.. రైతు భరోసా, కమ్యూనిటీ హాల్, స్మశాన వాటిక, వీధి దీపాలు, రోడ్ల పైసలన్నీ కేంద్ర ప్రభుత్వానివే.. అని స్పష్టం చేశారు.6 గ్యారంటీలపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదని కామెంట్స్ చేశారు. మండలానికి ఒక గ్రామంలోనే 4 పథకాలకు ఎంపిక చేసి లబ్ది చేయడమేంటని ప్రశ్నించారు. కాంగ్రెస్ నేతల జేబుల నుండి రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు ఖర్చు చేస్తున్నారా? లేక పాకిస్తాన్.. బంగ్లాదేశ్ నుండి తెచ్చి ఖర్చు చేస్తున్నారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో పీఎం ఆవాస్ యోజన పేరుతో 2 లక్షల 40 వేల ఇండ్లను కేంద్రం మంజూరు చేస్తే.. కేసీఆర్ ఒక్క ఇల్లు కట్టకుండా ప్రజలను రోడ్డున పడేసింది నిజం కాదా అని మండిపడ్డారు. డబుల్ బెడ్రూం ఇండ్ల పేరుతో ప్రజలను మభ్యపెట్టి మోసం చేసింది నిజం కాదా? అంటూ ఫైర్ అయ్యారు.

# రాజ్యాంగాన్ని మార్చాడానికి మోదీ ప్రయత్నం

-మొదటిపేజీ తరువాయి

ఇది రెండు పరివార్ ల మధ్య జరుగుతున్నయుద్ధం. ఒకటి గాంధీ పరివార్ మరొకటి గాడ్సే పరివార్. గాడ్సే పరివార్ వైపు నుంచి మోదీ గాంధీ పరివార్ వైపు నుంచి రాహుల్ గాంధీ పోరాడుతున్నారు. అందుకే మనమంతా గాంధీ పరివార్ గా రాహుల్ గాంధీకి మద్దతుగా నిలవాలి . రాహుల్ గాంధీ నేతృత్వంలో దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి రాజ్యాంగాన్ని పరిరక్షించాలని అన్నారు.

**బీజేపీ అంటే బ్రిటిష్ జనతా పార్టీ**

బీజేపీ అంటే భారతీయ జనతా పార్టీ కాదని, బ్రిటిష్ జనతా పార్టీ అంటూ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ సంధర్భంగా బీజేపీని ఉద్దేశించి సీఎం సంచలన కామెంట్స్ చేశారు. ముందుగా ర్యాలీలో పాల్గొనేందుకు వచ్చిన సీఎం రేవంత్ రెడ్డికి స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.ర్యాలీలో పాల్గొని సీఎం మాట్లాడుతూ.. రాజ్యాంగ పరిరక్షణకు రాహుల్ గాంధీతో కలిసి మనం ఈ పోరాటం చేస్తున్నట్లు తెలిపారు. ఇది ఎన్నికల ర్యాలీ కాదని, ఇది ఒక యుద్ధమంటూ సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. ఈ



యుద్ధం రాజ్యాంగ పరిరక్షణ కోసం పోరాడేవారికి, రాజ్యాంగాన్ని మార్చాలనుకునేవారికి మధ్య జరుగుతోందన్నారు. ప్రధానిగా మోదీ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి రాజ్యాంగాన్ని మార్చేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. రాహుల్ గాంధీ ఈ విషయాన్ని ముందుగానే గుర్తించి రాజ్యాంగ పరిరక్షణకు పోరాడుతున్నారన్నారు. ఘజనీ మహమ్మద్ హిందుస్తాన్ ను దోచుకోవడానికి ప్రయత్నించిన తరహాలో, రాజ్యాంగాన్ని మార్చాలని ప్రధాని మోదీ ప్రయత్నిస్తున్నారన్నారు. కానీ ఆయన ప్రయత్నం ఫలించడంలేదని ఎద్దేవా చేశారు.ఆనాడు బ్రిటిషర్ల నుంచి మహాత్మా గాంధీ దేశాన్ని రక్షించినట్లు, భారతీయ జనతాపార్టీ పేరుతో చలామని అవుతున్న బ్రిటిష్ జనతా పార్టీని ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ నిలబడ్డారని సీఎం తెలిపారు. ఈ యుద్ధంలో మనమంతా రాహుల్ గాంధీతో కలిసి నడవాలని, ప్రధానంగా యువతీ యువకులు ముందడుగు వేయాలని సూచించారు. రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు మనమంతా కలిసికట్టుగా పోరాడాలని, ఇది రెండు పరివార్ ల మధ్య జరుగుతున్నయుద్ధం అంటూ సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు.ఒకటి గాంధీ పరివార్.. మరొకటి గాడ్సే పరివార్ అన్న సీఎం, గాడ్సే పరివార్ వైపు నుంచి మోదీ, గాంధీ పరివార్ వైపు నుంచి రాహుల్ గాంధీ పోరాటం సాగిస్తున్నట్లు సీఎం తెలిపారు. అందుకే మనమంతా గాంధీ పరివార్ గా రాహుల్ గాంధీకి మద్దతుగా నిలవాలని, రాహుల్ గాంధీ నేతృత్వంలో దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి రాజ్యాంగాన్ని పరిరక్షించాలని సీఎం కోరారు.

# ఖాతాల్లో రైతుభరోసా

-మొదటిపేజీ తరువాయి

గ్రామాల సంఖ్య కనపడుతుందని తుమ్మల స్పష్టం చేశారు. వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయభరోసా నిధుల జమకూడా కొనసాగుతుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. అర్హులైన ప్రతిరైతుకు రైతుభరోసా నిధులను జమచేస్తామని ఆయన స్పష్టం చేశారు. సాగుయోగ్యం కాని భూముల గుర్తింపు సర్వేకొనసాగుతుందని ఆయన వివరించారు. మార్చి 31లోపు లబ్ధిదారులందరికీ నిధుల జమ పూర్తిచేస్తామని తెలిపారు.

**రైతు భరోసా నిధులు ఏ జిల్లాకు ఎంత విడుదలయ్యాయంటే :**

ఆదిలాబాద్ జిల్లాలో 17 మండలాల్లోని 21 గ్రామాలకు చెందిన 6,411 మంది రైతుల బ్యాంకు భాగాల్లో రూ.14.49 కోట్లు జమ అయ్యాయి.

భద్రాద్రి కొత్తగూడం జిల్లాలో 23 మండలాల్లోని 25 గ్రామాలకు చెందిన 22,242 రైతులకు రూ. 39.07 కోట్లు జమ అయ్యాయి.

హన్మకొండ జిల్లాలో 12 మండలాల్లో 12 గ్రామాలకు చెందిన 12,545 రైతులకు రూ. 14.30 కోట్లు జమ అయ్యాయి.

జగిత్యాల జిల్లాలో 20 మండలాల్లో 20 గ్రామాలకు చెందిన 22,242 రైతులకు రూ. 39.07 కోట్లు జమ అయ్యాయి.

జనగామ జిల్లాలో 12 మండలాల్లోని 12 గ్రామాలకు చెందిన 12,320 రైతులకు రూ. 15.91 కోట్లు జమ అయ్యాయి.

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 12 మండలాల్లోని 12 గ్రామాలకు చెందిన 7,073 రైతులకు రూ.8.67 కోట్లు జమ అయ్యాయి.

జోగులాంబ గద్వాల జిల్లాలో 13 మండలాల్లోని 13 గ్రామాలకు చెందిన 7,829 రైతులకు రూ. 12.47 కోట్లు జమ అయ్యాయి.

కామారెడ్డి జిల్లాలో 22 మండలాలోని 24 గ్రామాలకు చెందిన 9,062 రైతులకు రూ.8.35 కోట్లు జమ అయ్యాయి.

కరీంనగర్ జిల్లాలో 15 మండలాల్లోని 15 గ్రామాలకు చెందిన 14,226 రైతులకు రూ.15.96 కోట్లు జమ అయ్యాయి.



ఖమ్మం జిల్లాలో 21 మండలాల్లోని 21 గ్రామాలకు చెందిన 20,802 రైతులకు రూ.28.42 కోట్లు జమ అయ్యాయి.

కోమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో 15 మండలాల్లోని 19 గ్రామాలకు చెందిన 4,344 రైతులకు రూ.8.62 కోట్లు జమ అయ్యాయి.

మహబూబాబాద్ జిల్లాలో 18 మండలాల్లోని 19 గ్రామాలకు చెందిన 14,611 రైతులకు రూ.18.14 కోట్లు జమ అయ్యాయి.

మహబూబ్ నగర్ జిల్లాలో 16 మండలాల్లోని 16 గ్రామాలకు చెందిన 14,575 రైతులకు రూ. 17.27 కోట్లు జమ అయ్యాయి.

**జిల్లాల వారిగా విడుదలైన రైతుభరోసా నిధులు :**

మంచిర్యాల జిల్లాలో 16 మండలాల్లోని 17 గ్రామాలకు చెందిన 7,143 రైతులకు రూ.8.72 కోట్లు జమ అయ్యాయి.

మెదక్ జిల్లాలో 21 మండలాల్లోని 21 గ్రామాలకు చెందిన 14,833 రైతులకు రూ. 14.06 కోట్లు జమ అయ్యాయి.

మేడ్చల్ జిల్లాలో 5 మండలాల్లోని 5 గ్రామాలకు చెందిన 2,706 రైతులకు రూ.3.14 కోట్లు జమ అయ్యాయి.

ములుగు జిల్లాలో 9 మండలాల్లోని 9 గ్రామాలకు చెందిన 6,678 రైతులకు రూ.8.26 కోట్లు జమ అయ్యాయి.

నాగర్ కర్నూల్ జిల్లాలో 20 మండలాల్లోని 20 గ్రామాలకు చెందిన 16,806 రైతులకు రూ. 23.05 కోట్లు జమ అయ్యాయి.

నల్గొండ జిల్లాలో 31 మండలాల్లోని 31 గ్రామాలకు చెందిన 35,568 రైతులకు రూ.46.93 కోట్లు జమ అయ్యాయి.

నారాయణపేట జిల్లాలో 13 మండలాల్లోని 13 గ్రామాలకు చెందిన 9,348 రైతులకు రూ. 13.87 కోట్లు అయ్యాయి.

నిర్మల్ జిల్లాలో 18 మండలాల్లో 18 గ్రామాలకు చెందిన 7,912 రైతులకు రూ. 10.56 కోట్లు జమ అయ్యాయి.

నిజామాబాద్ జిల్లాలో 31 మండలాల్లోని 31 గ్రామాలకు చెందిన 35,568 రైతులకు రూ.46.93 కోట్లు జమ అయ్యాయి.

పెద్దపల్లి జిల్లాలో 13 మండలాల్లోని 13 గ్రామాలకు చెందిన 9,885 రైతులకు రూ. 10.14 కోట్లు జమ అయ్యాయి.

రాజన్న సిరిసిల్ల జిల్లాలో 12 మండలాల్లోని 12 గ్రామాలకు చెందిన 9,724 రైతులకు రూ. 12.26 కోట్లు జమ అయ్యాయి.

రంగారెడ్డి జిల్లాలో 21 మండలాల్లోని 21 గ్రామాలకు చెందిన 15,597 రైతులకు రూ.20.32 కోట్లు జమ అయ్యాయి.

సంగారెడ్డి జిల్లాలో 25 మండలాల్లోని 25 గ్రామాలకు చెందిన 19,933 రైతులకు రూ. 24.15 కోట్లు జమ చేశారు.

సిద్దిపేట జిల్లాలో 26 మండలాల్లోని 26 గ్రామాలకు చెందిన 31,170 రైతులకు రూ. 36.76 కోట్లు జమ అయ్యాయి.

సూర్యాపేట జిల్లాలో 23 మండలాల్లోని 23 గ్రామాలకు చెందిన 29,352 రైతులకు రూ. 37.84 కోట్లు జమ అయ్యాయి.

వికారాబాద్ జిల్లాలో 20 మండలాల్లోని 20 గ్రామాలకు చెందిన 8,609 రైతులకు రూ.11.18 కోట్లు జమ అయ్యాయి.

వనపర్తి జిల్లాలో 15 మండలాల్లోని 15 గ్రామాలకు చెందిన 9,441 రైతులకు రూ.12.25 కోట్లు జమ అయ్యాయి.

వరంగల్ జిల్లాలో 11 మండలాల్లోని 11 గ్రామాలకు చెందిన 11,386 రైతులకు రూ. 12.86 కోట్లు జమ అయ్యాయి.

యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 మండలాల్లోని 17 గ్రామాలకు చెందిన 17,576 రైతులకు 26.95 కోట్ల రూపాయలు విడుదల చేయడం జరిగిందని మంత్రి తెలిపారు.

## తెలంగాణ బిజెపి అధ్యక్షుడిగా ఈటల రాజేందర్!

-మొదటిపేజీ తరువాయి

అవసరం లేదంటూ తాజాగా కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలతో ఈటల నియామకం దాదాపు కన్ఫామ్ అయినట్లే అంటున్నారు. తెలంగాణ కాషాయ రథ సారథిగా మల్కాజ్‌గిరి ఎంపీ, మాజీ మంత్రి ఈటెల రాజేందర్ ఎంపిక దాదాపు ఖరారైదంట. ఈ నెలాఖరు లోపే దాని పై అధికారిక ప్రకటన, ఈటెల పగ్గాలు చేపట్టడం ఖాయమంటు న్నారు.పార్టీ సంస్థాగత ఎన్నికలు దాదాపు పూర్తవుతున్న క్రమంలో కీలకమైన రాష్ట్ర అధ్యక్ష పదవి ఖరారుపై జాతీయపార్టీ దృష్టి సారిం చింది. ఈటల సారథ్యంపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రత్యేక శ్రద్ధతో ఉన్నారంట.

## ఈ సిపాయిలు తీసుకొచ్చిన పెట్టుబడులను చూసి.. మనకు అజీర్తి అయిందట

-మొదటిపేజీ తరువాయి

ఉల్టా ఉన్నావు.. తుపాకీ పట్టుకుని విద్యార్థుల మీదకు గురిపెట్టావు. ఉద్యమంలో కాంగ్రెస్, టీఆర్ఎస్‌కు తేడా ఏందంటే.. 9 నెలల పాటు ఒక తల్లి బిడ్డను ఎలా మోస్తదో.. పురిటినొప్పులు పడుతూ ఒక బిడ్డకు ఎలా జన్మనిస్తదో.. అలానే టీఆర్ఎస్ కూడా కేసులు ఎదుర్కొని, దెబ్బలు తిని, ఎదురుదెబ్బలు తిని, అవమానాలకు గురై 14 ఏండ్ల పాటు తెలంగాణ ప్రజలను ఐక్యం చేసి.. చావు నోట్లో తలపెట్టి.. తల్లి పాత్ర పోషించి, పురిటినొప్పులు పడి తెలంగాణ అనే బిడ్డకు జన్మనిచ్చిన పాత్ర టీఆర్ఎస్‌ది. తెలంగాణ ఉద్యమంలో నీ కాంగ్రెస్ పార్టీ పాత్ర ఏంది.. ఉంటే గింటే ఆ మంత్రసాని పాత్ర పోషించింది అని కేటీఆర్ తెలిపారు. నీవు పెట్టబడులు తెస్తే అందరికంటే ఎక్కువగా సంతోషపడుతాం. రూ. లక్షా 78 వేల కోట్లు అని బిల్డప్ ఇచ్చుడు కాదు.. 2024లో ఇట్లనే చెప్పారు.. రూ. 42 వేల కోట్ల పెట్టుబడులు తెచ్చామని గవర్నర్ ప్రసంగం, బడ్జెట్ ప్రసంగంలో చెప్పారు. కానీ ఇవాళ ప్రజలు మీ మీద అనుమాన పడుతున్నారు. నేతి బీరకాయలో ఎంత నెయ్యి ఉంటదో.. కాంగ్రెస్ పార్టీ 420 హామీల్లో కూడా వాస్తవం అంతే ఉంటది అని. 42 వేల కోట్ల పెట్టబడులు అని చెప్పినా.. ఇప్పటికీ ఒక్కటి కూడా రాలేదు.. కాబట్టి నిన్ను ఎవరు నమ్మతలేరు. ప్రభుత్వ, ప్రజల పైసలతో హోర్డింగ్స్ పెడుతున్నవ్.. మా బొమ్మలు ఎందుకు.. చేతనైతే నీ బొమ్మ పెట్టుకో. రేవంత్ రెడ్డి చేతనైతే ఎప్పుడు పెట్టుబడులు వస్తాయో చెప్పు.. మా పిల్లలకు ఉద్యోగాలు ఎప్పుడు వస్తాయో చెప్పు. మా కంటే ఎక్కువ చేసి చూపెడితే మీకు సన్మానం కూడా చేస్తాను అని కేటీఆర్ పేర్కొన్నారు. నిన్న కొడంగల్‌లో ఒకటే స్పీచ్‌లో రెండు మాటలు మాట్లాడిండు.. తెల్లారే వరకు అందరికి రైతు భరోసా పైసలు పడుతవి అని చెప్పిండు.. 15 నిమిషాల్లో మాట మార్చిండు.. రేవంత్ రెడ్డిని చూస్తే డౌటస్తుంది.. అపరిచితుడు సినిమాలో రాము, రెమోలా ఉన్నాడు. అందరికీ తెల్లారే వరకు డబ్బులు పడుతవి అని అన్నాడు.. పది నిమిషాల్లోనే మాట మార్చి 31 వరకు అన్నాడు. ఏడాది మళ్లీ చెప్పలేదు. కాబట్టి వీరి మాటలకు గ్యారెంటీ లేదు. మార్చి 31 డెడ్‌లైన్ ఎందుకు పెట్టిండో తెలుసా.. ఓట్ల కోసం. 12786 గ్రామపంచాయతీలు ఉంటే 612 గ్రామాల్లోనే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేస్తదంట అని కేటీఆర్ పేర్కొన్నారు.

**రేవంత్ ఏడాది పాలనలో 12 వేల ఉద్యోగాలు కూడా భర్తీ చేయలేదు**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఏడాదిలో 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామన్న రేవంత్ రెడ్డి హామీ నీటి మీద రాతలైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రేవంత్ సర్కార్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన తర్వాత కూడా 12 వేల ఉద్యోగాలు దాటలేదు అని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్వీ క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. రాహుల్ గాంధీ అశోక్‌నగర్ వెళ్లి.. గ్రూప్స్‌కు ప్రిపేరవుతున్న అభ్యర్థులతో మాట్లాడుతూ.. కేసీఆర్ ఉద్యోగాలు ఇవ్వలేదని దుష్ప్రచారం చేసి.. ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి వాగ్దానం చేశారు. కానీ ఇవాళ్టికి ఒక కొత్త నోటిఫికేషన్ ఇవ్వలేదు. ఇక కేసీఆర్ హయాంలో ఉద్యోగాలు ఇవ్వలేదని అంటున్నారు. 2 లక్షల 32 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చి 1,60,283 ఉద్యోగాలను భర్తీ చేశాం. కానీ ఇవ్వనేలేదు అని కాంగ్రెసోళ్లు ప్రచారం చేశారు. కేసీఆర్ ప్రభుత్వంలో ఏడాదికి 16 వేల ఉద్యోగాల చొప్పున భర్తీ చేశాం. కానీ ప్రచారం చేసుకోవడంలో విఫలమయ్యాం. పేపర్లు లీక్ అయ్యాయని అభ్యర్థులను రెచ్చగొట్టి మనకు దూరం చేశారని కేటీఆర్ తెలిపారు. ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని రాహుల్ చెప్పారు. ఏడాది పూర్తయినా తర్వాత కూడా 12 వేల ఉద్యోగాలు దాటలేదు. మనం వేసిన నోటిఫికేషన్లకు ఉద్యోగాలు ఇచ్చి తామే ఇచ్చినట్టు ఫోజులు కొట్టుకుంటున్నారు. అందుకే ఈ విషయాలను సోషల్ మీడియా, కాలేజీ, స్కూల్ సభల్లో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా చెప్పాల్సిన బాధ్యత మనపై ఉంది. మెడికల్, రెసిడెన్షియల్, నర్సింగ్ కాలేజీల గురించి చెప్పాల్సిన బాధ్యత మనపై ఉంది. 95 శాతం ఉద్యోగాలు స్థానికులకు ఉన్న అవకాశం కేవలం తెలంగాణ రాష్ట్రంలోనే ఉంది. ఇతర రాష్ట్రాలకు ఈ వెసులుబాటు లేదు. ఓపెన్ కేటగిరలో కూడా మనం కొట్లాడొచ్చు. రాష్ట్రపతిని ఒప్పించి, మెప్పించి కేసీఆర్ రిజర్వేషన్లు తీసుకొచ్చారని కేటీఆర్ గుర్తు చేశారు.

**రేవంత్ రెడ్డికి బుద్ధి ప్రసాదించాలని..**
**గాంధీ విగ్రహాలకు వినతి పత్రాలు ఇద్దాం**

కాంగ్రెస్ పార్టీ అనేక అబద్ధపు హామీలిచ్చి అధికారంలోకి వచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. అబద్దాలతో పాలన కొనసాగిస్తున్న రేవంత్ రెడ్డికి బుద్ధి ప్రసాదించాలని జనవరి 30వ తేదీన మహాత్మా గాంధీ విగ్రహాలకు వినతి పత్రాలు ఇద్దామని బీఆర్ఎస్వీ నేతలకు, విద్యార్థులకు కేటీఆర్ పిలుపునిచ్చారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్వీ క్యాలెండర్ ఆవిష్కరణ అనంతరం కేటీఆర్ మాట్లాడారు. జనవరి 30వ తేదీన మహాత్మా గాంధీ వర్ధంతి.. బాపును తలచుకుంటూ.. కాంగ్రెస్ మోసాన్ని ఎండగడుతూ ఒరిజినల్ గాంధీ.. ఈ డూప్లికేట్ గాంధీలకు బుద్ధి తెచ్చేలా ఒక ప్రోగ్రామ్ తీసుకుందాం. జనవరి 30 నాటికి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 420 రోజులు అవుతుంది కాబట్టి.. 420 హామీలపై ప్రశ్నిద్దాం. గాంధీ విగ్రహం వద్దకు వెళ్లి వినతపత్రం ఇస్తూ.. సోనియా, రాహుల్, ప్రియాంక గాంధీ కలలోకి వచ్చి.. రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పేట్టు ఆదేశాలు ఇవ్వండంటూ వినతిపత్రం ఇద్దాం. రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్వీ శ్రేణులకు కేటీఆర్ పిలుపునిచ్చారు. వ్యవసాయ శాఖ మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి నేతృత్వంలో రైతుల ఆత్మహత్యలపై ఏర్పాటు చేసిన అధ్యయన కమిటీ ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాలో పర్యటించి.. ఆ రైతుల కుటుంబాల్లో భరోసా నింపింది. ఆదిలాబాద్‌లో బ్యాంకులోనే రైతు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ 420 రోజుల్లో 410 మంది రైతులు చనిపోయారు. గురుకులాల్లో పెద్ద ఎత్తున పిల్లలు ఆత్మహత్య చేసుకుంటున్నారు. హయత్‌నగర్‌లో మైనార్టీ గురుకులంలో ఇవాళ ఓ విద్యార్థిని చనిపోయింది. మెట్‌పల్లిలో ఆరుగురు విద్యార్థులకు పాము కరిచిందని కేటీఆర్ గుర్తు చేశారు. గురుకుల విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని చెప్పి.. బీఆర్ఎస్వీ నేతృత్వంలో గురుకులాల బాట కార్యక్రమం చేపడితే.. ప్రభుత్వం కళ్లు తెరిచింది. మంత్రులు, కలెక్టర్లు గురుకులాల్లో పర్యటించారు. రెండు రోజులు మంత్రులు డ్రామాలు ఆడి.. మళ్లీ గురుకులా వైపు కన్నెత్తి చూడడం లేదు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత 30 మంది పైచిలుకు నేత కార్మికులు ఆత్మహత్య చేసుకున్నారు. ఆటో డ్రైవర్లు కూడా ఆత్మహత్య చేసుకున్నారు. వీరందరని ఆదుకోండి.. ఇకనైనా మొద్దునిద్ర వీడండి అని ప్రభుత్వానికి సూచించాం. 420 హామీల మోసాలను ఇంటింటికి తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కేటీఆర్ పేర్కొన్నారు.

## ఫిబ్రవరి 9 నుంచి ఆర్టీసీ సమ్మె..!
## ఎండీ సజ్జనార్‌కు నోటీసులు

**హైదరాబాద్ :** తెలంగాణ ఆర్టీసీ జేఏసీ ఆధ్వర్యంలో కార్మిక సంఘాల నేతలు ఆర్టీసీ యాజమాన్యానికి సమ్మె నోటీసులు ఇచ్చారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వంలో ఆర్టీసీ ఉద్యోగుల విలీనం, రెండు పీఆర్సీల అమలు, సీసీఎస్, పీఎఫ్ డబ్బులు రూ. 2,700 కోట్ల చెల్లింపు తదితర డిమాండ్లను యాజమాన్యం ముందు ఉంచారు. డిమాండ్లు నెరవేర్చకుంటే ఫిబ్రవరి 9వ తేదీ నుంచి సమ్మెకు దిగుతామని నోటీసుల్లో పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు గడుస్తున్నప్పటికీ.. ఆర్టీసీ కార్మికుల సమస్యలపై స్పందించడం లేదన్నారు. ఆర్టీసీ కార్మికులను నిర్లక్ష్యం చేస్తున్నారని సంఘాల నేతలు మండిపడ్డారు. ఇలానే నిర్లక్ష్యం వహిస్తే ప్రభుత్వానికి తమ తడాఖా ఏంటో చూపిస్తామని హెచ్చరించారు. ఐదేండ్ల తర్వాత సమ్మె చేయడం ఇదే తొలిసారి అని గుర్తు చేశారు. ఆర్టీసీని ప్రయివేటుపరం చేస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి.

## కర్ణాటక మంత్రులను కలిసిన జడ్చర్ల ఎమ్మెల్యే



జడ్చర్ల, తెలంగాణ సేన న్యూస్: జనవరి 28 యాద్గిర్‌లో కర్ణాటక హెూమ్ మినిస్టర్ డా. జి. పరమేశ్వర. పరిశ్రమల మంత్రి శరణ జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి మర్యాదపూర్వకంగా పలు అంశాల పైన కలిశారు. చర్చించారు. అనంతరం భోజనం చేశారు. యాద్గిర్ ఎమ్మెల్యే చెన్నారెడ్డి ఎటిల్ తన్నూర్, షారాపూర్ ఎమ్మెల్యే రాజా వేణుగోపాలు తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 1 నుంచి ఏపీలో రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెంపు

ఆంధ్రప్రదేశ్‌లో చాలా ప్రాంతాల్లో భూమి విలువ కంటే రిజిస్ట్రేషన్ విలువలో వ్యత్యాసాలు ఉన్నట్లు కూటమి ప్రభుత్వం గుర్తించింది. వీటిని సరిచేయాలని నిర్ణయించింది. మార్పుల కారణంగా భూముల రిజిస్ట్రేషన్ విలువ పెంచబోతున్నట్లు స్పష్టం చేశారు రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్. రిజిస్ట్రేషన్ బుక్ విలువ పెంచి రిజిస్ట్రేషన్ రేట్లు నిర్ణయిస్తామన్నారు.గ్రోత్ కారిడార్లు, భూముల విలువ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో 20శాతం రిజిస్ట్రేషన్ చార్జీలు పెరుగుతాయన్నారు మంత్రి అనగాని. గత వైసీపీ పాలనలో రిజిస్ట్రేషన్ విలువల సవరణలో శాస్త్రీయ విధానాన్ని అనుసరించలేదన్నారు. కొన్ని చోట్ల రిజిస్ట్రేషన్ విలువ ఇష్టానుసారంగా పెంచారని.. ఆ విలువల్ని తగ్గిస్తామన్నారు. అసంబద్ధంగా జరిగిన రిజిస్ట్రేషన్ విలువల మార్పులో శాస్త్రీయ కోణంలో సవరిస్తున్నామన్నారు సత్యప్రసాద్. చరిత్రలో మొదటిసారిగా కొన్ని ప్రాంతాల్లో భూముల రిజిస్ట్రేషన్ విలువను తగ్గించబోతున్నామన్నారు. అయితే.. అమరావతి పరిసర గ్రామాల్లో చార్జీల పెంపు ఉండబోదని క్లారిటీ ఇచ్చారు. ప్రధానంగా విశాఖ, రాయలసీమ ప్రాంతాల్లో ఎక్కువగా రిజిస్ట్రేషన్ చార్జీలు పెరిగే ఛాన్స్ ఉంది.

## ఉదయం లేచేసరికి 12 ఇళ్ల ముందు ఎర్ర జాకెట్ ముక్క, మిరప కాయలు

సోమవారం తెలతెలవారుతుండగానే వెంకటాయపాలెం ఎస్సీ కాలనీ వాసులు నిద్ర లేచారు. ఎప్పటి లాగే మిరపకాయల కోతల కోసం పొలాలకు వెళ్లాల్సి ఉంది. అయితే నిద్ర లేచి ఇంటి బయటకు వచ్చే సరికి ఎర్ర జాకెట్ ముక్కలో నిమ్మకాయలు, మిరప కాయలు, బూడిద వేసిన ప్యాకెట్ ముగ్గులో కనిపించాయి. దీంతో గ్రామంలో ఒక రకమైన అలజడి ప్రారంభమైంది. దాదాపు పన్నెండు ఇళ్ల ముందు ఇటువంటి ఆనవాళ్లు ఉన్నాయి. దీంతో ఒక్కసారిగా స్థానికుల్లో భయాందోళనలు నెలకొన్నాయి. క్షుద్ర పూజలు జరిగాయన్న ప్రచారం జరిగింది. అయితే పొద్దుపొడిచేసరికి ఈ సమాచారం గ్రామం మొత్తం పాకటంతో ఎవరూ చేశారన్న అంశంపై కూపీ లాగటం మొదలైంది. అయితే ఎవరికి వారు తమకు తెలియదంటే తమకు తెలియదని చెప్పారు. రాత్రి గ్రామానికి కొత్త వారు వచ్చిన ఆనవాళ్లు కూడా లేవు. దీంతో కొంతమంది స్థానికులు 100 డయల్ చేశారు. దీంతో పోలీసులు గ్రామానికి వచ్చి ఎర్ర జాకెట్ ముక్కలో ఉంచిన వాటిని పరిశీలించి, ఫోటోలు తీసుకొని వెళ్లారు. ఒక వైపు పోలీసుల దర్యాప్తు కొనసాగతుండగానే మరొకవైపు గ్రామస్థులంతా ఒక మాటపైకి వచ్చారు. గ్రామ ఆలయంలో ప్రతి ఒక్కరూ ప్రమాణం చేయాలని నిర్ణయించారు. ఎప్పుడు లేని విధంగా క్షుద్ర పూజలు చేసిన ఆనవాళ్లు బయటపడటంతో ఏం చేయాలో పాలు పోని పరిస్థితిలో స్తానికులు ఉండిపోయారు. ఆకతాయిలు ఎవరైనా చేసి ఉండవచ్చన్న భావన వ్యక్తం అవుతోంది. అయితే ఒకటి కాదు%ొ% రెండు కాదు%ొ% ఏకంగా పన్నెండు ఇళ్ల ముందు ఇటువంటి ఆనవాళ్లు కనిపించడంతో భయాందోళనలు మరింత ఎక్కువయ్యాయి. అయితే పోలీసులు గ్రామంలో బీట్స్ నిర్వహించేందుకు సిద్ధమయ్యారు. ఎవరో ఆకతాయిలు చేసి ఉంటారని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పోలీసులు చెబుతున్నారు.

## సెల్‌ఫోన్ మింగిన మహిళ

పాపం ఆమె మానసిక రోగి.. ఆరోగ్యం క్షీణించింది.. ఎప్పుడు ఏం చేస్తుందో అర్థం కాని పరిస్థితి.. దీంతో కుటుంబసభ్యులు ఆమె వెన్నంటే ఉంటూ చికిత్స అందిస్తున్నారు.. ఈ క్రమంలోనే.. ఓ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. ఈ సమయంలో సెల్ ఫోన్ మింగింది ఆ మహిళ.. దీంతో ప్రాణాలు కోల్పోయింది.. మానసిక రుగ్మలతో బాధపడుతూ.. సెల్‌ఫోన్ మింగి ప్రాణాలు కోల్పోయిన విషాదకర ఘటన ఆంధ్రప్రదేశ్ లోని కాకినాడలో చోటుచేసుకుంది.. మహిళ సెల్ ఫోన్ మింగిన తర్వాత జీజీహెచ్‌లో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు.కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజమహేంద్రవరం రూరల్ మండలం బొమ్మూరుకు చెందిన పెనుమళ్ల రమ్య స్మృతి(35) గత 15 ఏళ్ల నుంచి మానసిక రుగ్మతలతో బాధపడుతోంది. ఈ క్రమంలోనే ఆమె ఆరోగ్యం క్షీణించడంతో స్మృతిని కుటుంబసభ్యులు శనివారం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించారు. అక్కడ డాక్టర్లు ఆమెకు వైద్యం అందిస్తున్నారు. ఈ క్రమంలోనే ఆమె కీ ప్యాడ్ మొబైల్‌ను మింగేసింది. అయితే, బంధువులు మొబైల్ కనిపించకపోవడంతో స్మృతి బెడ్ వద్ద వెతికారు.. దొరకలేదు.. కొద్దిసేపటి తర్వాత రమ్యను ప్రశ్నించగా.. తాను మొబైల్ మింగినట్లు చెప్పింది.. దీంతో వెంటనే కుటుంబసభ్యులు డాక్టర్లకు సమాచారం ఇచ్చారు.. పరీక్షించిన వైద్యులు సర్జరీ చేసి మొబైల్‌ను తొలగించారు.

## సమాచార హక్కు చట్టం ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి



హైదరాబాద్, జనవరి 27, తెలంగాణ సేన న్యూస్: సమాచార హక్కు చట్టాన్ని ప్రజలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ టాలీవుడ్ హీరో మరియు టీమా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్.కిరణ్ కుమార్ అన్నారు. సమాచార హక్కు చట్టం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఆర్టీఐ ఆధ్వర్యంలో మార్చి నెలలో రవీంద్ర భారతి లో జరిగే సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సు పోస్టర్ ను కిరణ్ కుమార్ ఆవిష్కరించారు. ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల నుంచి సమాచారాన్ని అడిగి తీసుకునే అధికారమే సమాచార హక్కు, సామాన్యుడికి ఏ ఆఫీసుకు వెళ్లిన పని చేయించుకోవడం తనకు కావలసిన సమాచారాన్ని రాబట్టడం కష్టతరమైన నేపథ్యంలో భారత ప్రభుత్వం 12 అక్టోబర్ 2005 తేదీన ఈ సమాచార హక్కు చట్టం అమల్లోకి వచ్చింది. దీనిని ఉపయోగించుకొని ప్రభుత్వ పనులపై సమాచారాన్ని పొందవచ్చు. ప్రభుత్వ పాలనా వ్యవస్థలో ప్రతి భారత పౌరుడు సామాజిక బాధ్యతగా అవినీతి అక్రమాలను నిరోధించడానికి పేద ప్రజలకు ఆర్టీఐ ఆవశ్యకత ఎంతో ఉందని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి, రాష్ట్ర మహిళా కార్యనిర్వాహక అధ్యక్షురాలు జి.ప్రియా రెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు చింతల రాఘవేందర్ ముదిరాజ్,హైదరాబాద్ జిల్లా అధికార ప్రతినిధి రాసునూరి లక్ష్మణ్, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ముచ్చర్ల మల్లేష్,రంగారెడ్డి జిల్లా సంయుక్త కార్యదర్శి దీపక్ కులకర్ణి తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు



మల్కాజ్గిరి, తెలంగాణ సేన న్యూస్: మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని చెన్నాపురం చౌరస్తా వద్ద గల విజన్ ఇండి ఫౌండేషన్ ఓల్డ్‌ఏజ్ హెూమ్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు జరపడం జరిగినది ? ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సి. ఐ సైదయ్య గారు, ఎస్సై ఈదృశ ఆలీ, ఎస్సై రాము, ఎస్ఐ లక్ష్మయ్య హాజరై జెండాను ఎగరవేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో విజన్ ఫౌండేషన్ ఫౌండర్ ఏ. నాగరాజు గారు, సెక్రటరీ, జె. వైకుంఠ రావు అలాగే జాయింట్ సెక్రెటరీ ఎన్ శ్రీపతి తదితరులు పాల్గొనడం జరిగినది. ఈ సందర్భంగా సీఐ సైదయ్య గారు వృద్ధాశ్రమం లోని వృద్ధులకు బట్టలు అలాగే స్వీట్స్ పంచి వారి బాగోగులు తెలుసుకొని, వారికి మేము ఉన్నామంటూ భరోసాని కల్పిస్తూ వారితో ఎంతో సంతోషంగా మాట్లాడి కొంత సమయాన్ని గడపడం విశేషం.

## ప్రియుడితో కలిసి భర్తను హతమార్చిన భార్య

నింద్ర మండలం ఇరుగువాయికి చెందిన సుగంధికి పిచ్చాటూరు మండలం గజ సింగరాజాపురంకు చెందిన ఆంటోనీతో 12 ఏళ్ల క్రితం పెళ్లి జరిగింది. వీళ్ళిద్దరికీ ముగ్గురు పిల్లలు కూడా ఉన్నారు. అయితే పెళ్లికి ముందే అరుల్ రాజ్ అనే యువకుడితో ప్రేమాయణం కొనసాగిస్తున్న సుగందికి ఇష్టం లేకుండానే పెద్దలు పెళ్లి చేశారు. పెద్దల చేసిన పెళ్లితో ఒకవైపు భర్త ఆంటోనీతో వైవాహిక జీవితాన్ని కొనసాగిస్తూనే.. మరోవైపు ప్రియుడు అరుల్ రాజ్‌తో సుగంధి ప్రేమాయణం కొనసాగించింది. ఈ విషయం భర్త ఆంటోనీకి తెలిసి చాలాసార్లు మందలించాడు. అరుల్ రాజ్‌తో వివాహేతర సంబంధం కొనసాగించిన సుగంధి తీరును నిలదీశాడు. ఈ మేరకు గొడవలు కూడా జరిగాయి. భార్య సుగంధి ప్రవర్తన మాత్రం మారలేదు. భార్య తీరు నచ్చని భర్త ఆంటోనీ అడ్డుగా ఉన్నాడని భావించి అడ్డు తొలగించుకునే ప్రయత్నం చేసింది భార్య సుగంది. ఇంకేముంది పక్కా ప్లాన్ అమలు చేసింది. అడ్డుగా ఉన్న భర్తను కడతేరించేందుకు ప్రియుడు అరుణ్ రాజ్‌తో కలిసి ప్లాన్ చేసింది సుగంధి. మద్యం మత్తులో నిద్రిస్తున్న భర్త ఆంథోనీ మెడకు తాడు బిగించి హతమార్చి చనిపోయాడంటూ నాటకం ఆడిన సుగంధి వ్యవహారం బయటకు వచ్చింది. ముందు అనుమానాస్పద మృతిగానే కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన పోలీసులు. పొంతనలేని సమాధానం చెప్పిన భార్య సుగంధినే భర్తను చంపిన హంతకురాలిగా నిర్ధారించారు. ప్రియుడు అరుల్ రాజ్‌తో పాటు సుగంధిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు పోలీసులు. మద్యానికి బానిసైన ఆంటోనీని ప్రియుడు అరుల్ రాజ్ వెంట మద్యం సేవించేందుకు పంపిన సుగంధి మొత్తం ప్లాన్ అమలు చేసింది. ఈ నెల 25న రాత్రి 9 గంటల సమయంలో జిఎస్ పురం శివారు ప్రాంతంలోకి జన సంచారం లేని ప్రదేశంలోకి ఆంటోనీని తీసుకెళ్లి పీకలదాకా మద్యం తాగించారు. ఆ తర్వాత ఆంటోనీని బైక్‌పై ఎక్కించుకుని తిరిగి ఇంటికి తీసుకొచ్చిన అరుల్ రాజ్ సుగంధితో కలిసి ప్లాన్ అమలు చేశాడు. వెంట తెచ్చిన తాడుతో మెడకు చుట్టి ఊపిరి పోయేంతవరకు బిగించి హతమార్చారు. సుగంధి, అరుల్ రాజ్ ఇద్దరూ అంటోని చనిపోయినట్టు నిర్ధారించుకున్నాక అక్కడి నుంచి అరుల్ రాజ్ ఉడాయించగా.. సుగంది మాత్రం మద్యం కిక్ ఎక్కువై భర్త చనిపోయినట్లు డ్రామా ఆడింది.

మద్యం మత్తులో భర్త చనిపోయాడని నానాయాగి చేసింది. ముందు అనుమానాస్పద మృతిగానే భావించిన పోలీసులు సుగంధిపై అనుమానం వచ్చి విచారించారు. పొంతన లేని సమాధానాలు చెబుతూ వచ్చిన సుగంధి నుంచి అసలు నిజాన్ని బయట పెట్టించారు. ప్రియుడుపై మోజుతో అడ్డుగా ఉన్న భర్తను హతమార్చింది భార్యనేనని తెలిసిన పోలీసులు ఇద్దరినీ అరెస్టు చేశారు. రిమాండ్‌కు తరలించారు.

## చనిపోయిన పది రోజులకు వరించిన పద్మశ్రీ

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం గ్రామానికి బుర్రకథ కళాకారుడు మిరియాల అప్పారావుకు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రకటించింది%ొ%.గత 50 సంవత్సరాలుగా బుర్రకథ కళాకారుడిగా వేలాది ప్రదర్శనలు ఇచ్చిన అప్పారావు ఆకాశవాణి, దూరదర్శన్ లో సైతం ప్రదర్శనలు ఇచ్చి గుర్తింపు పొందారు. 76 ఏళ్ళ అప్పారావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా దశదినకర్మ జరుగుతున్న రోజే కేంద్ర ప్రభుత్వం ఈ అవార్డు ప్రకటించడంతో కుటుంబ సభ్యులు ఒక వైపు దుఃఖం, మరో వైపు సంతోషంతో అప్పారావును స్మరించుకున్నారు.1949 సెప్టెంబర్ 9వ తేదీన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నడకుదురులో మిరియాల వెంకట్రామయ్య, తిరుపతమ్మలకు జన్మించిన అప్పారావు బుర్రకథ కళాకారుడిగా రావులపాలెంలో స్థిరపడ్డారు. భార్య మిరియాల నాగమణితో కలిసి ఎన్నో బుర్రకథ ప్రదర్శనలు ఇచ్చిన అప్పారావు వందలాది మందికి శిక్షణ ఇచ్చి కళాకారులుగా తీర్చిదిద్దారు. భార్య నాగమణి 2018లో మరణించగా ఈనెల 15వ తేదీన అప్పారావు కన్నుమూశారు. మచంద్రపురం ప్రాంతానికి చెందిన టీవీ రేడియో కళాకారుడు రావిశెట్టి వీరేశం శిష్యుడైన అప్పారావు బుర్రకథకి జీవం పోసి ప్రత్యేక గుర్తింపు పొందారు. 1974లో రేడియో, 1993లో దూరదర్శన్ లో ప్రదర్శనలు ఇచ్చి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందారు. అలాగే వివిధ ప్రభుత్వ పథకాలకు ప్రచారం కల్పిస్తూ ఆయన చేసిన బుర్రకథ గానం ప్రజలను ఆకట్టుకునేది. బుర్రకథకి జీవం పోసిన అప్పారావు 1975లో పెద్దాపురంలో జరిగిన బుర్రకథ పోటీల్లో 50 తులాల వెండి కప్పు గెలుచుకుని అందరి దృష్టిని ఆకర్షించారు.ప్రస్తుతం ఆయన కుమారులు, కుమార్తెలతో పాటు మనవలు సైతం బుర్రకథ కళా రంగంలోనే కొనసాగుతూ ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని అంటున్నారు. అప్పారావుకు పద్మశ్రీ అవార్డు రావడంతో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వారి ఇంటికి కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు. అప్పారావు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన సేవలను కొనియాడారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం లో బోయిన్ పల్లి మార్కెట్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం : ఎమ్మెల్యే శ్రీ గణేష్..

**–మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం లో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీ గణేష్**

**– మార్కెట్ కమిటీ చైర్మన్ గా ప్రమాణా స్వీకారం చేసిన ఆనంద్ బాబు...**



కంటోన్మెంట్, తెలంగాణ సేన న్యూస్: 27 : బోయిన్ పల్లి మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార మహెూత్సవ కార్యక్రమం సోమవారం మార్కెట్ కార్యాలయ ఆవరణలో జరిగింది. ఈ ప్రమాణ స్వీకార మహెూత్సవానికి స్థానిక ఎమ్మెల్యే శ్రీ గణేష్ గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు . ఈ సందర్భంగా మార్కెట్ క్షమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ఆనంద్ బాబు దేవేందర్ లు, కమిటీ డైరెక్టర్ల చేత మార్కెట్ కమిటీ కార్యదర్శి గారు ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూ...సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి ,టీపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ , మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్ లు మీ పై ఉన్న నమ్మకంతో మీకు ఈ బాధ్యతలు కట్టబెట్టారని, ఆ నమ్మకాన్ని నిలబెట్టుకుని మార్కెట్ ను అభివృద్ధి పథం లో నిలపాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం మార్కెట్ లను రైతులకు మరింత చేరువ చేసి అభివృద్ధి చేయడానికి ఎంతో కృషి చేస్తుందన్నారు . కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి పనిచేసిన ప్రతి కార్యకర్తలందరికీ భవిష్యత్తులో తప్పకుండా న్యాయం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా కంటోన్మెంట్ బోర్డు అధికారుల తో సంప్రదించి ప్రతి షాపుకు తాగునీటి సరఫరా చేయడానికి కృషి చేస్తానని వెల్లడించారు. దీని తో పాటు మార్కెట్ కు వచ్చే రైతులకు, మహిళలు, పురుషులకు వేర్వేరుగా మరుగుదొడ్ల నిర్మాణం సాధ్యమైనంత తొందరగా పూర్తి చేస్తానని వెల్లడించారు. మార్కెట్ లో నూతన డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయడానికి తగిన చర్యలు తీసుకుంటానని చెప్పారు. మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఆనంద్ బాబు నియమాకం... బోయిన్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్గా ఆనంద్ బాబు సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. వైస్ చైర్మన్ గా డీబీ దేవేందర్, డైరెక్టర్లుగా అంకాల సాయి శరత్, దోమల సంతోష్ కుమార్, సంతూ జూలియస్, సీఎం. రామన్, బి. కృష్ణా రెడ్డి, కాసారం దుర్గేష్ గౌడ్, సిద్దాపురం ఆకాష్ రెడ్డి, ఆజాజ్ పాషా, నల్లోల్ల రాజేందర్, ఎండీ అస్లాం సోఫీ, ఎల్ ఏ. గౌతమ్, ఎస్. ప్రభాకర్ లు ప్రమాణా స్వీకారం చేశారు.

## రైతుల కళ్ళల్లో ఆనందం చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం.

**– తెలంగాణ బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్**



హైదరాబాద్ జనవరి 27 తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల కళ్ళల్లో ఆనందం చూడడమే తమ లక్ష్యంగా పనిచేస్తూ ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మరియు రేషన్ కార్డులు మంజూరు చేయడం కాంగ్రెస్ పార్టీ వేసిన మరో ముందు అడుగు అని బిసి స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ అన్నారు. సోమవారం నాడు ఆయన పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నాలుగు కీలక పథకాలు ప్రారంభం అయిన నేపథ్యంలో రైతులకు పంట పెట్టుబడి అందించే రైతు భరోసా, భూమి లేని రైతు కూలీలకు ఆర్థిక సహాయం అందించే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, పేదలకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలు ఇందులో అనేకమంది బీసీలు లబ్ధి పొందే అవకాశం ఉందని శ్రీకాంత్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు..

గత పది సంవత్సరాలుగా ఎలాంటి అభివృద్ధికి నోచుకోని వెనుకబడిన తరగతుల వారికి(బీసీలకి) కాంగ్రెసు రాష్ట్ర ప్రభుత్వం మన ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ అభివృద్ధి కార్యక్రమం యావత్తు తెలంగాణ రాష్ట్రానికి ఒక ముందడుగు అని, దావోసు లో జరిగిన ఆర్థిక సదస్సు-2025 తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడుల వరద రావడం అభినందనీయమని అన్నారు. ఎందరు ఏమీ అనుకున్నా రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో నా, బీసీ కులాల కార్యకర్తలంతా స్థానిక సంస్థల ఎన్నికల్లో సమర శంఖారావం పూరించి గ్రామీణ ప్రాంతాలలో కూడా ఇందిరమ్మ రాజ్యాన్ని ఏర్పాటు చేసేందుకు మీ వంతు కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపు ఇస్తున్నానని యువ నాయకులు బిసి స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత గౌడ్ తెలియజేశారు.

## గోల్డ్‌లోన్ కంపెనీలో రూ.8 కోట్లు స్వాహా.

**– అన్నం పెట్టిన కంపెనీకి సున్నం రాసిన సిబ్బంది.**




అనంతపురం జిల్లా ఉరవకొండ పట్టణంలోని కనకదుర్గ గోల్డ్ ఫైనాన్స్ కంపెనీలో ఘరానా మోసం.. సంస్థ బ్రాంచ్ మేనేజర్, సిబ్బంది చేతివాటం.. నకిలీ బంగారం తాకట్టు పెట్టి 56లక్షల కాజేసిన కనకదుర్గ గోల్డ్ ఫైనాన్స్ ఉద్యోగులు. అనంతపురం జిల్లా ఉరవకొండ పట్టణంలో కనకదుర్గ గోల్డ్ ఫైనాన్స్ లిమిటెడ్ కంపెనీ లోని సొంత ఉద్యోగులే సంస్థకు పంగనామం పెట్టారు. 1,158 గ్రాముల నకిలీ బంగారు ఆభరణాలు తనకా పెట్టి 56 లక్షలు నగదు కాజేశారు. అన్నం పెట్టిన కంపెనీకే ఉరవకొండ బ్రాంచ్ లో పనిచేస్తున్న సిబ్బంది సున్నం రాశారు.కంపెనీ ఆడిట్ లో ఈ ఘరానా మోసం వెలుగు చూడడంతో ఫైనాన్స్ కంపెనీ రీజనల్ ప్రాజెక్ట్ హెడ్ తిరుపాల్ ఫిర్యాదు మేరకు ఉరవకొండ పోలీసులు బ్రాంచ్ మేనేజర్ ప్రశాంత్ కుమార్ తో పాటు చాకలి వెంకటేశ్వర్లు (అసిస్టెంట్ మేనేజర్), రామాంజనేయులు(ఆడిటర్), జ్వాలా చంద్రశేఖర్ రెడ్డి (కనకదుర్గ గోల్డ్ ఫైనాన్స్ జనరల్), గురునాథరెడ్డి(కనకదుర్గ గోల్డ్ ఫైనాన్స్ ఏరియా మేనేజర్), నలుగురిపై కేసు నమోదు చేశారు. నకిలీ బంగారం తనకా పెట్టిన వ్యవహారం కొద్దిరోజులు కిందటే కంపెనీ ఆడిట్ లో వెలుగు చూసింది.అయితే అధికారికంగా ఈ విషయాన్ని ఎవరు వెళ్లకుండా వెల్లడించకుండా అంతర్గతంగా విచారణ జరిపించి విషయం బయటికి పొక్కకుండా బంగారం సర్దుబాటు చేయాలని సంస్థ యాజమాన్యం ప్రయత్నించినట్లు తెలుస్తోంది. ఈ ప్రయత్నంలో విఫలమైన యాజమాన్యం చివరకు ఉరవకొండ కనకదుర్గ గోల్డ్ ఫైనాన్స్ సంస్థ బ్రాంచ్ ఉద్యోగులే సంస్థను మోసం చేసినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు316(2), 316(4), 316(5)318(4),3(5),61(2) సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## ఏపీలో మరో భారీ స్కామ్ తెరపైకి.

బంగారంపై రుణాలు%ొ%ఇలాంటి బోర్డు చూసి.. ఎలాంటి వెరిఫై చేయకుండా నగలు తాకట్టు పెడితే జరిగేది మోసం. చిత్తూరు, అనంతపురం జిల్లాలోని కనకదుర్గ గోల్డ్ ఫైనాన్స్ లో అదే జరిగింది. ఆఫీసులో దొంగలు పడలేదు%ొ% కానీ నకిలీ బంగారంలో బడా గోల్‌మాల్‌కు తెరలేపిన ఇంటి దొంగల వ్యవహారం ఇప్పుడు టాక్ ఆఫ్ ది ఏపీగా మారింది. చిత్తూరు జిల్లా పుంగనూరు, పలమనేరులో కనకదుర్గా గోల్డ్ లోన్స్ సంస్థకు ఉద్యోగులే పంగనామాలు పెట్టారు. తమ బంధువుల, స్నేహితుల ద్వారా నకిలీ బంగారం తనఖా పెట్టించి ఎడాపెడా లోన్లు ఇచ్చేశారు. చెక్ చేస్తే ఆడిట్‌లో 8 కోట్ల స్కామ్ బయటపడింది. సిబ్బంది సహా 26 మందిపై కేసు ఫైల్ చేశారు పోలీసులుమరోవైపు అనంతపురం జిల్లా ఉరవకొండలోని కనకదుర్గ గోల్డ్ ఫైనాన్స్‌లోనూ సేమ్ టు సేమ్ స్కామ్ తెరపైకి వచ్చింది. కంపెనీ మేనేజర్, సిబ్బంది కుమ్మక్కై నకిలీ బంగారం తాకట్టు పెట్టి 56 లక్షల నగదు నొక్కేశారు. కంపెనీ ఆడిట్‌లో అసలు విషయం బయటపడింది. కనక దుర్గ గోల్డ్ ఫైనాన్స్ ప్రతినిధుల ఫిర్యాదుతో బ్రాంచ్ మేనేజర్ ప్రశాంత్ కుమార్ , అసిస్టెంట్ మేనేజర్ వెంకటేశ్వర్లు, ఆడిటర్ రామాంజనేయులు, మేనేజర్లు జ్వాలా చంద్రశేఖర్ రెడ్డి, గురునాథ్ రెడ్డిలపై కేసు ఫైల్ చేశారు ఉరవకొండ పోలీసులు.

# రియల్ మీ ప్రపంచంలో మొదటి కోల్డ్ సెన్సిటివ్ రంగులు మార్చే ఫోన్ అయిన రియల్ మీ 14 ప్రో సిరీస్ మార్కెట్లోకి

న్యూ డిల్లీ, 27 జనవరీ 2025: రియల్ మీ అనేది భారత యువత లో ఒక పేరుగాంచిన స్మార్ట్ఫోన్ బ్రాండ్. అది ఈరోజు వారి స్మార్ట్ఫోన్ %ఽ% ఏ ఐ ఓ టి పోర్ట్ఫోలియో ని ఎక్కడా చూడని ఉత్పత్తులలో ప్రవేశపెట్టింది. అత్యంత మెరుగైన రియల్ మీ 14 ప్రో సిరీస్ 5 జి మరియు రియల్ మీ బడ్స్ వైర్ లెస్ 5 ని అందిస్తుంది. రియల్ మీ 14 సిరీస్ 5 జి లో రియల్ మీ 14 ప్రో 5 జి మరియు రియల్ మీ 14 ప్రో ం 5 జి అనే రెండు రకాలు అందుబాటులో ఉన్నాయి. రెండు ఫోన్‌లు ప్రఖ్యాత డానిష్ డిజైన్ స్టూడియో, వాలూర్ డిజైనర్ల సహకారంతో చాలా సూక్ష్మంగా రూపొందించబడ్డాయి, ఇది ప్రపంచంలోని మొట్టమొదటి చల్లని-సెన్సిటివ్ రంగు-మారుతున్న స్మార్ట్‌ఫోన్‌ల ప్రారంభానికి గుర్తుగా ఉంది.ఎలాంటి ఇబ్బంది లేని వినియోగదారుని విభాగం లో మొదటి ఫోన్ అనుభవాన్ని కూడా అందిస్తుంది.



అనుభవాన్ని అందిస్తూ మెరుగైన బ్రాండ్ రేంజ్ ని అత్యధిక నాణ్యత ఉన్న ఆడియో పరికరాలకు అందిస్తుంది. మేము ఈ వినూతమైన స్మార్ట్ఫోన్ లతో పాటు రియల్ మీ బడ్స్ వైర్లెస్ 5 ఏ ఎన్ సి ని కూడా పరిచయం చేస్తున్నాము. అది మెరుగైన శబ్ద నాణ్యతా తో పాటు ఎక్కడా చూడని వినియోగదారుని అనుభవాన్ని కూడా అందిస్తుంది" అని లాంచ్ గురించి మాట్లాడుతూ రియల్ మీ వ్యాఖ్యాత అన్నారు. అది 22,999 రూపాయలకు 8 GB+128+B మరియు 24,999 రూపాయలకు 8 GB+256+B అనే రెండు స్టోరేజ్ రకాలలో కూడా అందుబాటులో ఉంటుంది మరియు అది మెరుగైన మరియు అది వినియోగదారులకు

# టిక్‌టాక్ కొనుగోలు రేసులో యూట్యూబర్, సాఫ్ట్‌వేర్ కంపెనీ

టిక్‌టాక్‌ను కొనాలని తనకు చాలా ఆసక్తిగా ఉందని ప్రముఖ అమెరికన్ యూట్యూబర్ మిస్టర్ బీస్ట్ ప్రకటించారు. అమెరికాలో చైనా సోషల్ మీడియా యాప్ టిక్‌టాక్ వ్యాపారాన్ని కొనేందుకు చాలామందే పోటీపడుతున్నారు. ఈ జాబితాలో ప్రఖ్యాత అమెరికా కంపెనీలు, బిలియనీర్లతో పాటు ఒక విఖ్యాత యూట్యూబర్ కూడా ఉన్నాడు. ఆ వివరాలు తెలియాలంటే ఈ కథనాన్ని చదవాల్సిందే. టిక్‌టాక్‌ను కొనాలని తనకు చాలా ఆసక్తిగా ఉందని ప్రముఖ అమెరికన్ యూట్యూబర్ మిస్టర్ బీస్ట్ ప్రకటించారు. టిక్‌టాక్‌కు కొత్త సీఈఓగా అవకాశం లభిస్తే తాను సంతోషిస్తానన్నారు.ఒక ప్రైవేట్ జెట్‌లో కూర్చుని మిస్టర్ బీస్ట్ ఈ కామెంట్స్ చేశారు. మిస్టర్ బీస్ట్ ప్రపంచంలోని టాప్ యూట్యూబర్లలో ఒకరు. ఆయన యూట్యూబ్ ఛానల్‌కు కోట్లాది మంది సబ్‌స్క్రయిబర్లు ఉన్నారు. ఆయన పోస్ట్ చేసే ఒక్కో వీడియోకు కోట్లాది వ్యూస్ వస్తుంటాయి. మిస్టర్ బీస్ట్ తన కొత్త ఫాలోవర్లలో పలువురిని ఎంపిక చేసి లక్షలాది రూపాయల ప్రైజులు ఇస్తుంటారు. ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడు ఎలాన్ మస్క్. అమెరికా అధ్యక్ష ఎన్నికల ప్రచారం కోసం డొనాల్డ్ ట్రంప్‌కు భారీగా విరాళాలను మస్క్ ఇచ్చారు. ట్రంప్ అమెరికా అధ్యక్షుడు అయ్యారు. అమెరికా ప్రభుత్వంలోని గవర్నమెంట్ ఎఫీషియెన్సీ విభాగం (డోజ్) సారథిగా మస్క్ నియమితులు అయ్యారు. ట్రంప్‌కు సన్నిహితుడు కావడంతో మస్క్‌కే టిక్‌టాక్‌ను అమ్మేయాలని చైనా ప్లాన్ చేస్తోందట. ఇప్పటికే మస్క్ చేతిలో ఎక్స్ (ట్విట్టర్) ఉంది. దానికి టిక్‌టాక్ తోడైతే .. అపర కుబేరుడు మస్క్ సోషల్ మీడియా వ్యాపారం మరింత జోరును అందుకుంటుంది. ఒరాకిల్.. ప్రపంచ ప్రఖ్యాత సాఫ్ట్‌వేర్ కంపెనీ. ఇది మొదటి నుంచీ ట్రంప్ బాగా మద్దతు అందిస్తోంది. ట్రంప్‌కు అత్యంత సన్నిహితుల్లో ఒరాకిల్ చైర్మన్ లారీ ఎలిసన్ ఒకరు. టిక్‌టాక్ కంపెనీ ప్రధాన సర్వర్ ప్రొవైడర్‌లలో ఒరాకిల్ కంపెనీ ఒకటి. బిలియన్ల కొద్దీ టిక్‌టాక్ వీడియోలను స్టోర్ చేసేది ఒరాకిల్ కంపెనీ డేటా సెంటర్‌లోనే.




అందుకే తాము సైతం టిక్‌టాక్‌ను కొనేందుకు రెడీ అని ఒరాకిల్ చైర్మన్ లారీ ఎలిసన్ ప్రకటించారు. తమకు సొంత డేటా సెంటర్లు, సర్వర్ల వ్యవస్థలు ఉన్నందున.. టిక్‌టాక్ నిర్వహణ చాలా ఈజీని అని ఆయన వెల్లడించారు. టిక్‌టాక్ పూర్తి బ్యాన్ చేయడం కంటే, తమ లాంటి కంపెనీకి ఇస్తే బెటర్ అని లారీ ఎలిసన్ వాదిస్తున్నారు. టిక్‌టాక్‌పై అమెరికాలో బ్యాన్ పడకుండా ఆపిన వ్యక్తుల్లో ఈయన కూడా ఉన్నారట. ఒకవేళ టిక్‌టాక్ బ్యాన్ అయితే, దాని నుంచి వచ్చే సర్వర్ల నిర్వహణ ఆర్డర్ ఆగిపోతుందని ఒరాకిల్ కంపెనీ పెద్దలకు బాగా తెలుసు. టిక్‌టాక్ పేరెంట్ కంపెనీ బైట్‌డాన్స్ చైనా కేంద్రంగా కార్యకలాపాలను నిర్వహిస్తుంటుంది. అమెరికాలోని టిక్ టాక్ వ్యాపారాన్ని ఏదైనా అమెరికా కంపెనీకి అమ్మేయాలని ఓ కోర్టు ఆదేశాలిచ్చింది. దీనికి ఈ ఏడాది జనవరి 19 వరకు గడువు ఇచ్చింది. అయితే ట్రంప్ అమెరికా అధ్యక్షుడు కాగానే ఇందుకోసం టిక్‌టాక్‌కు 75 రోజుల గడువు ఇస్తూ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌ను విడుదల చేశారు. అంటే ఈ ఏడాది ఏప్రిల్ 10లోగా టిక్‌టాక్ అమెరికా వ్యాపారాన్ని అమ్మేయాలి. దాని 50 శాతం యాజమాన్య హక్కులు అమెరికా కంపెనీకే ఉండాలని ట్రంప్ స్పష్టం చేశారు. దీన్ని ఎవరు కొంటారో వేచిచూడాలి.

# టాప్ 10లో నాలుగు సంస్థల ఎంక్యాప్ రూ. 1.25 లక్షల కోట్లు హాంఫట్




దలాల్ స్ట్రీట్‌లో మదుపరులల్లో బలహీన సెంటిమెంట్ల నేపథ్యంలో క్రితం వారం దేశీయ స్టాక్ మార్కెట్లలో టాప్ 10 సంస్థల్లో నాలుగు సంస్థలు మార్కెట్ క్యాపిటలైజేషన్‌లో రూ. 125397.45 కోట్లు కోల్పోయాయి. వాటిలో రిలయన్స్ ఇండస్ట్రీస్ భారీగా నష్టపోయింది. క్రితం వారం బిఎస్ఇ ఇండెక్స్ సెన్సెక్స్ 428.87 పాయింట్లు (0.55 శాతం), ఎన్ఎస్ఇ సూచీ నిఫ్టీ 111 పాయింట్లు (0.47 శాతం) నష్టపోయాయి. మార్కెట్‌లో సానుకూల పరిస్థితులు నెలకొన్నా ఈక్విటీ మార్కెట్లు పుంజుకోలేకపోయాయి. ఫలితంగా వరుసగా మూడవ వారం ఎన్ఎస్ఇ సూచీ నిఫ్టీ నష్టాలతో ముగిసిందని స్వస్తికా ఇన్వెస్ట్‌మార్ట్ రీసర్చ్ హెడ్ సంతోష్ మీనా తెలిపారు.

రిలయన్స్ ఇండస్ట్రీస్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 74969.35 కోట్లు నష్టపోయి రూ. 1685998.34 కోట్లకు చేరుకున్నది. భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసి) ఎంక్యాప్ రూ. 21251.99 కోట్ల పతనంతో రూ.9472.06 కోట్ల వద్ద స్థిరపడింది. భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్‌బిఐ) ఎంక్యాప్ రూ. 17626.13 కోట్లు కోల్పోయి రూ. 664304.09 కోట్ల వద్ద నిలిచింది. ఐసిఐసిఐ బ్యాంక్ ఎంక్యాప్ రూ. 11549.98 కోట్ల నష్టంతో రూ. 853945.19 కోట్లకు పరిమితమైంది. మరొక వైపు ఇన్ఫోసిస్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 24934.38 కోట్ల వృద్ధితో రూ. 778612.76 కోట్లకు చేరుకుంది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ ఎంక్యాప్ రూ. 9828.08 కోట్లు పుంజుకుని వృద్ధితో రూ. 1261627.89 కోట్ల వద్ద స్థిరపడింది. భారతీ ఎయిర్‌టెల్ ఎంక్యాప్ రూ. 9398.89 కోట్ల వృద్ధితో రూ. 936413.86 కోట్ల వద్ద నిలిచింది. టిసిఎస్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 9262.3 కోట్లు పెరిగి రూ. 1501976.67 కోట్ల వద్ద ముగిసింది. హెచ్‌యుఎల్ ఎంక్యాప్ రూ. 3442.15 కోట్లు వృద్ధి చెంది రూ. 556594.67 కోట్లకు చేరుకుంది. ఐటిసి ఎంక్యాప్ రూ. 1689.08 కోట్ల లబ్ధితో రూ. 552392.01 కోట్ల వద్ద ముగిసింది. క్రితం వారం ట్రేడింగ్ ముగిసిన తరువాత బిఎస్ఇ లిస్టెడ్ కంపెనీల్లో టాప్ సంస్థగా రిలయన్స్ కొనసాగుతోంది. తదుపరి స్థానాల్లో టిసిఎస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, ఐసిఐసిఐ బ్యాంక్, ఇన్ఫోసిస్, ఎస్‌బిఐ, హెచ్‌యుఎల్, ఐటిసి, ఎల్ఐసి నిలిచాయి.

# ద్విచక్ర వాహనాలు లగ్జరీ కాదు..



ప్రస్తుత భారత మార్కెట్లో ద్విచక్ర వాహనాలు లగ్జరీ వస్తువు ఏ మాత్రం కాదని, వాటిపై పన్ను తగ్గించాలని హోండా మోటార్‌సైకిల్ అండ్ స్కూటర్ ఇండియా (హెచ్ఎంఎస్ఐ) డైరెక్టర్ (సేల్స్, మార్కెటింగ్) యోగేశ్ మాధుర్ అన్నారు. భరించగల స్థాయి అనేది ఒక సమస్య కావడంతో వచ్చే ఏడాది పరిశ్రమ ఒక అంకె వృద్ధికి దిగజారే ముప్పును ఎదుర్కొంటున్న విషయం ఆయన గుర్తు చేశారు. మధ్యతరగతి ప్రజల కొనుగోలు శక్తిని పెంచడానికి ఆదాయపు పన్ను రేట్లను హేతుబద్ధీకరించడం కూడా అవసరమని ఆయన నొక్కి చెప్పారు. గ్రామీణ మార్కెట్లలో డిమాండ్ తగ్గినందు వల్ల ఈ ఏడాది స్కూటర్, మోటార్ సైకిళ్ల అమ్మకాలు ప్రోత్సాహకరంగా లేవని మాధుర్ చెప్పారు. 350 సీసీ వరకు టూ వీలర్లను ప్రభుత్వం 28 శాతం జీఎస్టీ శ్లాబ్‌లో పెట్టగా ఆ పై సామర్థ్యం గల వాహనాలకు 3 శాతం సెస్ కూడా అదనంగా విధిస్తోంది. ఫలితంగా అధిక సామర్థ్యం గల టూ వీలర్లపై పన్ను 31 శాతం వరకు ఉంటోంది. ఈ పన్ను భారాన్ని తగ్గించడం వల్ల టూవీలర్ పరిశ్రమకు భారీ ఊరట లభిస్తుందని మాధుర్ అన్నారు. గత ఏడాది ఆటో మొబైల్ ఎగుమతుల్లో 19 శాతం వృద్ధి నమోదైంది. ద్విచక్ర వాహన ఎగుమతులు పెరగడం ఇందుకు కారణం. 2023 లో 42,85,809 వాహనాలు విక్రయించగా 2024లో మొత్తం 50,98,810 వాహనాలు విక్రయించినట్టు భారత ఆటోమొబైల్ ఉత్పత్తిదారుల సంఘం (సియామ్) గణాంకాలు తెలుపుతున్నాయి. ప్రధానంగా లాటిన్ అమెరికా, ఆఫ్రికా దేశాల్లో భారత వాహనాలకు డిమాండ్ పెరిగిందని సియామ్ డైరెక్టర్ జనరల్ రాజేశ్ మీనన్ అన్నారు.


# ఎంఎఫ్‌లకు 'ఈక్విటీ' ధమాకా




గత ఏడాది (2024) దేశంలోని ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్ (ఎంఎఫ)కు బాగానే కలిసొచ్చింది. ఈ పథకాల ద్వారా ఎంఎఫ్ పరిశ్రమ గత ఏడాది రికార్డు స్థాయిలో రూ.3.94 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించింది. అంతకు ముందు సంవత్సరం సమీకరించిన రూ.1.61 లక్షల కోట్లతో పోలిస్తే ఇది రూ.2.33 లక్షల కోట్లు ఎక్కువ. దీంతో 2024 డిసెంబరు నాటికి ఈక్విటీ పథకాల ఎంఎఫల నిర్వహణలోని ఆస్తుల విలువ (ఏయూఎం) రూ.30.57 లక్షల కోట్లకు చేరింది. 2023 డిసెంబరుతో పోలిస్తే ఇది రూ.8.77 లక్షల కోట్లు ఎక్కువ. గత ఏడాది ఈక్విటీ పథకాల్లోకి వచ్చిన రూ.3.94 లక్షల కోట్ల పెట్టుబడుల్లో రూ.2.5 లక్షల కోట్లు క్రమానుగత పెట్టుబడుల (సిప్) ద్వారా సమకూరాయి. అయితే ప్రస్తుత సంవత్సరం (2025) ఈ పెట్టుబడులు అంత ఆశాజనకంగా కనిపించడం లేదు. మార్కెట్ ఆటుపోట్ల కారణంగా గత ఏడాది డిసెంబరు నుంచే ఈ పథకాల్లోకి పెట్టుబడుల వేగం తగ్గినట్టు జెర్మినేట్ ఇన్వెస్టర్ సర్వీసెస్ సీఈఓ సంతోష్ జోసెఫ్ చెప్పారు. సాధారణంగా ఈ పథకాల్లోకి పెట్టుబడులు మార్కెట్ పనితీరుపై ఆధారపడి ఉంటాయి. ప్రస్తుతం స్టాక్ మార్కెట్ తీవ్ర ఆటుపోట్లు ఎదుర్కొంటోంది. దీంతో ఈ సంవత్సరం కొత్త ఈక్విటీ పథకాలు కూడా మార్కెట్‌కు పెద్దగా రాకపోవచ్చని భావిస్తున్నారు. అయితే దీర్ఘకాలిక మదుపరులకు మాత్రం ప్రస్తుత మార్కెట్ అత్యంత అనువైందనే అంచనాలు వినిపిస్తున్నాయి.

# ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో ప్రారంభమైన ఫైర్ వాటర్ నియో

ఇప్పటికే హైటెక్ సిటీ, మియాపూర్‌లలో కార్యకలాపాలు నిర్వహిస్తోన్న ప్రీమియం ఫైన్ డైనింగ్ రెస్టారెంట్ ఫైర్ వాటర్ నియో తమ తాజా రెస్టారెంట్‌ను ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వద్ద



ప్రారంభించింది. ఈ బార్, కిచెన్ భారతీయ, అంతర్జాతీయ వంటకాలతో పాటుగా వైవిధ్యమైన కాక్‌టైల్ మెనూ అందించనుందని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ విష్ణు వర్ధన్ రెడ్డి తెలిపారు. దాదాపు 150 సీటర్ సామర్థ్యం కలిగిన ఈ రెస్ట్రో బార్‌లో 120 సీటర్ల మల్టీపర్పస్ హాల్ కూడా ఉంది. ఫైర్ వాటర్‌లో లగ్జరీ, సమకాలీన గ్లోబల్ కంఫర్ట్ ఫుడ్‌ను తీసుకువస్తున్నామన్న విష్ణు వర్ధన్ రెడ్డి, యూరోపియన్, ఇండియన్ వంటకాలను అందించనున్నామన్నారు. 2013లో తమ తొలి రెస్టారెంట్ హైదరాబాద్‌లో ప్రారంభమైందన్న ఆయన అసాధారణ భోజన అనుభవాలను నగరవాసులకు అందించడంతో పాటుగా అతిథులకు ఎన్నటికీ నిలిచిపోయే అనుభవాలను తాము సృష్టిస్తున్నామన్నారు. తమ బార్ అండ్ కిచెన్‌లో కాక్‌టైల్స్ ఓ కాన్వాస్‌లా రూపొందిస్తామంటూ ప్రతి కాక్‌టైల్‌నూ కళాత్మకంగా రూపొందిస్తామన్నారు. స్థానికతకు పెద్దపీట వేస్తూనే అంతర్జాతీయ రుచులను వీటిలో అందిస్తామన్నారు. చింతపండు కాస్త జోడించి, అసలైన తెలంగాణా రుచులను అందించేలా 'పోలా, అదిరిపోలా', నిమ్మ, తేనె తో పాటుగా చాయ్%-%స్పైస్డ్ బోర్బన్‌తో చేసిన 'వీడు మగాడురా బుజ్జి' వంటి ప్రాంతీయ కాక్‌టైల్స్‌తో పాటుగా పికెల్ టికెల్, స్మోకీ మనహటన్ వంటి సిగ్నేచర్ డ్రింక్స్ కూడా అందిస్తున్నామన్నారు. నానక్‌రామ్‌గూడాలోని ద డిస్ట్రిక్ట్ లెవల్ 12లో ఉన్న ఈ ప్రీమియం లగ్జరీ రెస్ట్రో బార్ మధ్యాహ్నం 12.30 గంటల నుంచి రాత్రి 11.30 గంటల వరకూ తెరిచి ఉంటుంది.

# హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ యొక్క కొత్త ప్రచారం

హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, భారతదేశంలోని ప్రముఖ జీవిత బీమా సంస్థల్లో ఒకటి, కుటుంబాలను నిర్మించడంలో మరియు వారి భవిష్యత్తును భద్రపరచడంలో తల్లిదండ్రుల విలువల శాశ్వత పాత్రను నొక్కి చూపించే కొత్త ప్రచారాన్ని ప్రారంభించింది. ఈ ప్రచారం కదిలే కథా ప్రసంగంతో, ప్రేమ, గౌరవం, పట్టుదల మరియు స్వాతంత్ర్యం వంటి విలువలు ఎలా శాశ్వతమైన బంధాలను ఏర్పరుస్తాయో, అడ్డంకులను అధిగమించడంలో ఎలా కీలకమవుతాయో ఆకర్షణీయంగా చూపిస్తుంది. హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ సాపేక్షమైన మరియు స్ఫూర్తిదాయకమైన ప్రకటన చిత్రాలను రూపొందించడంలో పేరుపొందింది, మరియు ఈ తాజా ప్రచారం ఓ కొత్త దృష్టికోణాన్ని తీసుకువస్తుంది. మారుతున్న ప్రపంచంలో, తల్లిదండ్రుల బోధనలు పిల్లలకు మార్గదర్శక దిక్సూచిగా ఎలా పనిచేస్తాయో ఈ ప్రచారం నొక్కి చెబుతుంది. ఇది విశ్వాసం మరియు సమగ్రతతో అవరోధాలను అధిగమించడంలో పిల్లలకు ఎలా సహాయపడుతుందో విశదీకరిస్తుంది. ఈ ప్రచారం ప్రధానంగా ఇద్దరు సోదరుల కథ, వారి కనిపించే సంబంధానికి మించినది, బదులుగా, వారి తల్లిదండ్రులు అందించే భాగస్వామ్య విలువలలో పాతుకుపోయింది. తోబుట్టువుల స్నేహం యొక్క సాధారణ క్షణం బలమైన విలువలను పెంపొందించడం మరియు సురక్షితమైన భవిష్యత్తు కోసం ఆర్థిక ప్రణాళికతో వాటిని పూర్తి చేయడం యొక్క ప్రాముఖ్యతను భావోద్వేగ రిమైండర్‌గా మారుస్తుంది. "భారతీయ పెంపకం ఎల్లప్పుడూ కుటుంబ విలువలు మరియు ఐక్యతలో పాతుకుపోయింది. ఇద్దరు సోదరుల ఈ ప్రత్యేకమైన మరియు హృదయపూర్వకమైన కథ, ఒక కుటుంబంలో అందించిన విలువలు వర్తమానాన్ని మాత్రమే కాకుండా తరువాతి తరం భవిష్యత్తును కూడా ఎలా రూపొందిస్తాయో చూపించే భావోద్వేగ ప్రయాణానికి ప్రేక్షకులను తీసుకువెళుతుందిబీ హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ సందేశం-సర్ ఉటా కే జియో కోసం సంపూర్ణంగా జీవం పోస్తోంది," అని మిస్టర్. విక్రమ్ పాండే, చీఫ్ క్రియేటివ్ ఆఫీసర్, లియో బర్నెట్ సౌత్ ఆసియా తెలిపారు.

# ఆ రోజున మహా కుంభమేళాకు పోటెత్తుతున్న భక్తులు



పవిత్ర మౌని అమావాస్య జనవరి 29న రానున్నది. ఈ సందర్భంగా ప్రయాగ్‌రాజ్‌కు భక్తులు పెద్ద సంఖ్యలో పోటెత్తుతున్నారు. వారంతా త్రివేణి సంగంలో పుణ్య స్నానం చేయడానికి పెద్ద సంఖ్యలో వస్తున్నారు. దేశం నలుమూలల నుంచి భక్తులు వస్తున్నారని అధికారులు తెలిపారు. రైల్వే స్టేషన్లు, బస్ స్టాండ్లు, హైవేలు భక్త జనకోటితో కిటకిటలాడుతున్నాయి. శుక్ర, శనివారాల్లో 1.25 కోట్లకు పైగా భక్తులు సంగంలో పుణ్యస్నానం చేశారు. మౌని అమావాస్యనాడు త్రివేణి సంగంలో పుణ్యస్నానానికి పెద్ద సంఖ్యలో భక్తులు వస్తున్నందున ఆ సంఖ్య 10 కోట్లకు పెరగవచ్చని అధికారులు భావిస్తున్నారు. భక్తుల కోసం అధికారులు, పోలీసులు విస్తృత ఏర్పాట్లు చేశారు. మొత్తం కుంభమేళా ప్రాంతాన్ని 'నో వెహికిల్ జోన్'గా ప్రకటించారు. భక్తులు సులభంగా రాకపోకలు సాగించేందుకు బారికేడ్లను ఏర్పాటు చేశారు.

అన్ని సెక్టార్లలో, జోన్లలో భక్తుల రాకపోకలు సులభతరం అయ్యేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. 'అమృత్ స్నాన్' సందర్భంగా ప్రజల సౌకర్యార్థం 'నో స్పెషల్ ప్రొటోకాల్ ' అమలుచేయనున్నారు.

పోటెత్తుతున్న జనసంద్రాన్ని నియంత్రించేందుకు 'ది ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ అండ్ కమాండ్ సెంటర్'(ఐసిసిసి)ని యాక్టివేట్ చేశారు. సంగం నోస్ వద్ద అత్యధిక జన కూటమి పోగవ్వకుండా జనాన్ని నియంత్రిస్తున్నారు. అత్యవసరపరిస్థితిని నియంత్రించేందుకు 'క్విక్ రెస్పాన్స్ టీమ్స్'ను మోహరించారు. అ నుమాన వ్యక్తులను ట్రాక్ చేయడానికి నిఘా కూడా పెట్టారు. కుంభమేళా ప్రాంతాన్ని అక్రమంగా ఆక్రమించిన దుకాణాలకు వ్యతిరేకంగా క్యాంపెయిన్ కూడా చేపట్టారు. వాహనాలను పార్కింగ్ జోన్ల వద్దకు పంపుతున్నారు. భక్తులకు మార్గనిర్దేశన చేయడానికి 2000కు పైగా 'సైనేజెస్' ఏర్పాటుచేశారు.కుంభమేళా అధికారిక చాట్‌బాట్‌ను డౌన్‌లోడ్ చేసుకోవలసిందిగా భక్తులను ప్రోత్సహిస్తున్నారు. సరైన రూట్ తెలుసుకునేందుకు చాట్‌బాట్‌కు అదనంగా గూగుల్ నేవిగేషన్, పోలీసుల సాయం కూడా భక్తులకు అందిస్తున్నారు.

# రెడ్‌క్రాస్‌కు నలుగురు ఇజ్రాయిలీ మహిళా సైనికుల అప్పగింత

గాజా సిటీ : తమవద్ద బందీలుగా వున్న నలుగురు ఇజ్రాయిలీ మహిళా సైనికులను హమాస్ కార్యకర్తలు శనివారం గాజాలోని రెడ్‌క్రాస్‌కు అప్పగించారు. అప్పగించడానికి ముందు వారిని జనాల ఎదుట ప్రదర్శనగా తీసుకువెళ్లారు. గాజా నగరంలోని పాలస్తీనా స్క్వేర్ వద్ద గల వేదికపై నిలుచుని ఆ నలుగురు మహిళలు నవ్వుతూ వేలాదిమంది ప్రజలకు చేయి ఊపుతూ కనిపించారు. వారందరూ 20ఏళ్ళ లోపు వయస్సు వారే. అనంతరం వారు అక్కడ వేచి వున్న రెడ్‌క్రాస్ వాహనాల్లో వెళ్ళిపోయారు. మరోవైపు, ఇందుకు ప్రతిగా ఇజ్రాయిల్ 70మంది పాలస్తీనా ఖైదీలను విడుదల చేసింది. అయితే వారిని తిరిగి గాజా లేదా వెస్ట్ బ్యాంక్‌కు వెళ్ళేందుకు అనుమతించడం లేదు. ఈజిప్ట్ ప్రభుత్వ కహెరా టివి ఈ మేరకు వెల్లడించింది. వారందరూ రాఫా సరిహద్దుల్లో ఈజిప్ట్ వైపునకు చేరుకుంటున్నారని తెలిపింది. హమాస్ చెరలో బందీగా వున్న సామాన్య మహిళ ఒకరు విడుదలై తమ వద్దకు చేరేవరకు పాలస్తీనా ఖైదీలను ఉత్తర గాజాలోకి తిరిగి వెళ్లనివ్వబోమని ఇజ్రాయిల్ తెలిపింది. అయితే యహూద్‌ను వచ్చే వారం విడుదల చేస్తామని తాము మధ్యవర్తులకు చెప్పామని హమాస్ సీనియర్ అధికారి తెలిపారు. కాగా ఇది చిన్న విషయమేనని ఈజిప్ట్ అధికారి ఒకరు వ్యాఖ్యానించారు. అయినా ఆ సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. ఇదిలావుండగా, ప్రధాని నెతన్యాహు కార్యాలయం బందీల విడుదల కార్యక్రమం వీడియోను విడుదల చేసింది. ఇజ్రాయిల్ ఆర్మీ బేస్ వద్ద వారికి సాదరంగా స్వాగతం పలుకుతున్న దృశ్యాలు అందులో వున్నాయి. శనివారం బందీల విడుదల వుందని తెలిసిన వెంటనే వారిని చూసేందుకు ఉదయం నుండే టెల్ అవీవ్‌లో, గాజా సిటీలో ప్రజలు పెద్ద సంఖ్యలో గుమిగూడారు. అక్కడ పరిస్థితులను ఎప్పటికప్పుడు లైవ్‌లో చూపిస్తూ ఇజ్రాయిల్ టివి ప్రసారం చేసింది. ఇజ్రాయిల్ ఆర్మీ ప్రతినిధి రియర్ అడ్మిరల్ డేనియల్ హగారి టివిలో మాట్లాడుతూ, యువతులైన ఆ నలుగురు బందీలను అలా ప్రదర్శనగా చూపించడాన్ని తీవ్రంగా నిరసించారు. గత ఆదివారం కాల్పుల విరమణ ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటివరకు ముగ్గురు బందీలు విడుదలయ్యారు. ఇందుకు బదులుగా 90మంది పాలస్తీనా ఖైదీలను విడుదల చేశారు. వీరిలో అందరూ మహిళలు, పిల్లలే.

# బిజెపి నేతలు 'నరకం వాసులు' కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే



బెంగళూరు : దేశ స్వాతంత్ర్యం కోసం గాని, ఆర్థిక వ్యవస్థ, సమాజం అభ్యున్నతి కోసం గాని ఏమీ చేయని బిజెపి నాయకులు 'నరకం వాసులు' అని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆదివారం అభివర్ణించారు. కేంద్రాన్ని, ముఖ్యంగా భారత రాజ్యాంగ రూపశిల్పి బిఆర్ అంబేద్కర్‌పై ఇటీవల రాజ్యసభలో అవమానకర వ్యాఖ్యలు చేసినందుకు కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షాను తీవ్ర స్థాయిలో ఖర్గే తూర్పారపడుతూ, బిజెపి ప్రభుత్వం అన్ని రాజ్యాంగ విలువలను మంటగలుపుతోందని ఆరోపించారు. బెంగళూరులోని కర్నాటక పిసిసి కార్యాలయంలో భారత త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి ఖర్గే ప్రసంగిస్తూ, కాంగ్రెస్ భారత్‌ను స్వతంత్ర దేశంగా చేసిందని, దేశ సమైక్యత కోసం పాటుపడుతోందని చెప్పారు.'అయితే, బాధాకరమైన విషయం ఏమిటంటే ఇటీవల మన ముఖ్య నేతలు, ముఖ్యంగా కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా రాజ్యాంగాన్ని అవమానించడం. భారత రాజ్యాంగ రూపశిల్పిపై అమిత్ షా హీనమైన వ్యాఖ్యలు చేశారు' అని ఖర్గే తెలిపారు. అమిత్ షా వ్యాఖ్యలను ఖర్గే గుర్తు చేస్తూ, 'నేను పార్లమెంట్‌లో ఉన్నాను. 'మీరు అంబేద్కర్ పేరు పఠిస్తూనే ఉంటారు. మీరు భగవంతుని పేరు ఉచ్చరించినట్లయితే మీరు స్వర్గంలో చోటు దక్కించుకుని ఉండేవారు' అని రాజ్యసభలో ఆయన (అమిత్ షా) అన్నారు' అని తెలియజేశారు. 'ఆ నరకం వాసులు మనకు స్వాతంత్ర్యం తీసుకురాలేకపోయారు, ఆర్థిక, సామాజిక పరంగా దేశం కోసం ఏ మంచి పనినీ చేయలేదు' అని ఖర్గే ఆరోపించారు. 75వ గణతంత్ర దినోత్సవం ప్రాముఖ్యాన్ని ఖర్గే నొక్కిచెబుతూ, రాజ్యాంగం ప్రకారం వ్యవహరించడం భారతీయులకు ప్రధానం అని, కానీ కొన్ని కారణాలుగా బిజెపి నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ విలువలను కాలరాస్తున్నదని అన్నారు. 'పౌరులకు, ముఖ్యంగా మహిళలకు స్వాతంత్ర్యం ఇచ్చిన హక్కులను కించపరుస్తున్నారు' అని ఖర్గే విమర్శించారు. భారత్‌ను ప్రపంచంలో మూడవ పెద్ద ఆర్థిక వ్యవస్థగా చేసేందుకు తాను కృషి చేస్తునానన్న ప్రధాని నరేంద్ర మోడీ ప్రకటనను కూడా ఖర్గే ఎద్దేవా చేశారు. 'మోడీ ఉపన్యాసాన్ని వింటున్నాను. ప్రపంచంలో మూడవ పెద్ద ఆర్థిక వ్యవస్థగా చేసేందుకు తాను పాటుపడుతున్నట్లు ఆయన చెప్పారు. కానీ అది ఐదవ స్థానం నుంచి కదలలేదు' అని ఖర్గే పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకత్వంలోని యుపిఎ దేశాన్ని నాలుగవ పెద్ద ఆర్థిక వ్యవస్థ చేసిందని, కానీ బిజెపి దాని ఐదవ స్థానానికి దిగజార్చిందని ఖర్గే వ్యాఖ్యానించారు.

# భారతీయులను కాపాడిన పాక్ అధికారికి అత్యున్నత పురస్కారం



మానవతా వైఖరితో అందరి మనసులను గెల్చుకున్నారు. పాకిస్తానీయుడే అయినప్పటికీ, భారతీయుల మన్ననలు కూడా ఆయనకు దక్కాయి. గతేడాది సౌదీ అరేబియాలోని మక్కాలో మండుటెండల నడుమ హజ్ యాత్ర జరుగుతున్న వేళ ఎంతోమంది ప్రాణాలను ఆసిఫ్ బషీర్ రక్షించారు. మక్కా పరిధిలో వేర్వేరుచోట్ల, వేర్వేరు దినాల్లో ఎండదెబ్బకు 26 మంది సొమ్మసిల్లి పడిపోయారు. వారందరినీ భుజాలపై ఎత్తుకొని మరీ హుటాహుటిన ఆస్పత్రులకు తరలించడంలో ఆసిఫ్ బషీర్ సహా పలువురితో కూడిన సహాయక టీమ్ కీలక పాత్ర పోషించింది. ఆ 26 మంది బాధితుల్లో 17 మంది భారత హజ్ యాత్రికులే ఉన్నారు. ఆసిఫ్ బషీర్ మక్కా పరిధిలోని మీనా ప్రాంతంలో హజ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తించారు. సమయ స్ఫూర్తితో వ్యవహరించి ప్రజల ప్రాణాలను నిలిపినందుకు పాకిస్తాన్ ప్రభుత్వం ఆసిఫ్ బషీర్‌కు దేశ మూడో అత్యున్నత పౌర పురస్కారం 'సితారే- ఇంతియాజ్'తో సత్కరించింది. ఈ పురస్కారాన్ని ఆసిఫ్ బషీర్‌కు పాకిస్తాన్ అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీ బహూకరించారు. గతేడాది జరిగిన హజ్‌యాత్రలో అధిక ఉష్ణోగ్రతల కారణంగా దాదాపు 1300 మంది హజ్ యాత్రికులు చనిపోయారు. వీరిలో దాదాపు 120 మందికిపైగా భారతీయులు ఉన్నారు. వివిధ దేశాల నుంచి కొందరు అక్రమ మార్గాల్లో సౌదీ అరేబియాకు చేరుకున్నారు. తక్కువ ఖర్చులో మక్కా నగరానికి చేరుకునే ప్రయత్నంలో.. కాలినడకన ఎడారుల్లో కిలోమీటర్ల కొద్దీ నడిచారు.

ఆ సమయంలో టెంపరేచర్స్ చాలా ఎక్కువగా ఉన్నాయి. అప్పట్లో 54 డిగ్రీల దాకా ఉష్ణోగ్రతలు సౌదీ ఎడారుల్లో నమోదయ్యాయి. ఈ ఎండల ధాటికి ఆ హజ్ యాత్రికులు డీహైడ్రేషన్‌కు గురయ్యారు. మక్కాకు వెళ్లే మార్గం మధ్యలోనే చాలామంది సొమ్మసిల్లి పడిపోయారు. దీంతో వారిని వెంటనే ఆస్పత్రుల్లో చేర్పించి అత్యవసర చికిత్స అందించారు. అయినా వందలాది మంది ప్రాణాలు కోల్పోవడం పవిత్ర హజ్ యాత్ర వేళ విషాదాన్ని మిగిల్చింది.

# స్వాతంత్ర్య సమరయోధుల దార్శనికతను సాకారం చేశాం

76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషి పౌరులందరికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధులు చేసిన త్యాగాలను, దేశం పట్ల వారి దార్శనికతను సాకారం చేసుకోవడానికి తమ ప్రభుత్వం చూపిన అంకితభావాన్ని గుర్తు చేసుకున్నారు. న్యూఢిల్లీలోని ఛత్రసల్ స్టేడియంలో జరిగిన గణతంత్ర దినోత్సవ కార్యక్రమంలో సీఎం అతిషి మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను త్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధులను ప్రజలు గుర్తుంచుకోవాలని కోరారు. "భగత్ సింగ్, మహాత్మా గాంధీ, లాలా లజపతి రాయ్, చంద్రశేఖర్ ఆజాద్ వంటి స్వాతంత్ర్య సమరయోధులు తమ గురించి కాదు, దేశం గురించి ఆలోచించారు.

వారి త్యాగాలు నాకు గగుర్పాటు కలిగిస్తున్నాయి" అని ఆమె అన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుడు భారతదేశ పరివర్తన ప్రయాణాన్ని, పౌరులందరికీ సమాన హక్కులను నిర్ధారించడంలో బిఆర్. అంబేద్కర్ నాయకత్వంలో రూపొందించిన రాజ్యాంగ పాత్రను కొనియాడారు. స్వాతంత్ర్య సమరయోధులు, బాబా సాహెబ్ కలలను నెరవేర్చడం తమ బాధ్యత అని, రాజ్యాంగం సమాన అవకాశాలను అందిస్తుందన్నారు. దీనిని నిజం చేయడానికి ఢిల్లీ ప్రభుత్వం అవిశ్రాంతంగా కృషి చేస్తోందని ఆమె అన్నారు. ముఖ్యంగా విద్య, ఆరోగ్య సంరక్షణ రంగాలలో ఢిల్లీ ప్రభుత్వం సాధించిన పురోగతిని ముఖ్యమంత్రి అతిషి వివరించారు. ఒకప్పుడు ఢిల్లీలోని ప్రభుత్వ పాఠశాలలు దయనీయ స్థితిలో ఉండేవని, పేద కుటుంబాల పిల్లలకు నాణ్యమైన విద్య అందుబాటులో లేకపోవడం వల్ల పేదరికం పెరిగిందన్నారు. నేడు ఢిల్లీ ప్రభుత్వ పాఠశాలలు నాణ్యమైన విద్యను అందించడం ద్వారా ఈ కుటుంబాల జీవితాలను మార్చాయని తాము గర్వంగా చెప్పుకుంటున్నామని ఆమె అన్నారు. మొహల్లా క్లినిక్‌లు సహా నగరం చేపట్టిన ఉచిత ఆరోగ్య సంరక్షణ కార్యక్రమాలను ముఖ్యమంత్రి ప్రశంసించారు. నివాసితులకు 24 గంటలూ విద్యుత్తు వంటి విజయాలను తెలిపారు. ఉచిత ఆరోగ్య సంరక్షణ, 24/7 విద్యుత్తును అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఢిల్లీ అని తెలిపారు. మన స్వేచ్ఛ కోసం పోరాడిన వారి కలలను నెరవేర్చే దిశగా అడుగులు వేస్తున్నామని అన్నారు.

# పార్ట్ టైమ్ జాబ్స్ మానేస్తున్న భారతీయ విద్యార్థులు

అమెరికా లో పార్ట్ టైమ్ ఉద్యోగాలు చేస్తున్న భారతీయ విద్యార్థులు భయం భయంగా గడుపుతున్నారు. స్టూడెంట్ వీసా (F-1) కలిగి ఉన్న వీరు యూనివర్సిటీ క్యాంపస్ పరిధిలోనే ఉద్యోగాలు చేయాల్సి ఉంటుంది. కానీ చాలామంది విద్యార్థులు గ్యాస్ స్టేషన్లు, రెస్టారెంట్లు, రిటైల్ స్టోర్లలో పార్ట్ టైమ్ చేస్తూ వస్తున్నారు. ఈ క్రమంలో తాజాగా ట్రంప్ వీరిపై కఠినమైన చర్యలు తీసుకునేందుకు చర్యలు చేపట్టారు. డొనాల్డ్ ట్రంప్ నేతృత్వంలోని అమెరికా ప్రభుత్వం వలసల విషయంలో కఠినమైన నిబంధనలు అమలు చేస్తోంది. విదేశీ విద్యార్థులు యూనివర్సిటీ నియమాలు ఉల్లంఘించి, క్యాంపస్ వెలుపల అనుమతి లేకుండా ఉద్యోగాలు చేస్తుండటంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. ఇలా బయట ఉద్యోగాలు చేయడం నిబంధనలకు విరుద్ధమని వారు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే తనిఖీలు చేపట్టడం మొదలుపెట్టారు. నిబంధనలు ఉల్లంఘిస్తున్న విద్యార్థులను గుర్తించి చర్యలు తీసుకోవాలని అధికారులకు ట్రంప్ ఆదేశాలు ఇవ్వడం తో ఈ తనిఖీల్లో పట్టుబడితే, వారి స్టూడెంట్ వీసాలను రద్దు చేస్తామని,

తక్షణమే స్వదేశాలకు పంపిస్తామని హెచ్చరిస్తున్నారు. దీనివల్ల విద్యార్థుల్లో తీవ్ర భయం నెలకొంది. పార్ట్ టైమ్ ఉద్యోగాలు మానేయాలని, నిబంధనలు అతిక్రమించకుండా ఉండాలని యూనివర్సిటీలు తమ విద్యార్థులకు సూచిస్తున్నాయి. మొత్తానికి, ట్రంప్ ప్రభుత్వం తీసుకుంటున్న కఠిన నిర్ణయాలు విదేశీ విద్యార్థుల జీవితాలను గడ్డు పరిస్థితుల్లోకి నెట్టుతున్నాయి.

# డెన్మార్క్ ప్రధానికి ట్రంప్ బెదిరింపులు..!

వాషింగ్టన్: డెన్మార్క్ అధీనంలోని గ్రీన్‌లాండ్ కోసం ఆ దేశ ప్రధాని మెటె ఫ్రెడెరిక్సన్ ను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బెదిరింపులకు పాల్పడినట్లు తెలుస్తోంది. తాజాగా ఈ ఇద్దరు దేశాధినేతల మధ్య 45 నిమిషాల పాటు ఫోన్ కాల్ సంభాషణ జరిగింది. ఈ సందర్భంగా గ్రీన్‌లాండ్ విషయమై ఆయన తన అభిప్రాయాన్ని గట్టిగానే వినిపించినట్లు అంతర్జాతీయ మీడియా కథనం తెలిపింది. ఇప్పటికే ట్రంప్ పలుమార్లు గ్రీన్‌లాండ్‌ను కొనుగోలు చేస్తానని ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా ఇదే విషయమై ఈ ఇద్దరి మధ్య చర్చ జరిగింది. గ్రీన్‌లాండ్‌ను స్వాధీనం చేసుకునే విషయంలో తాము సీరియస్‌గా ఉన్నట్లు ట్రంప్ చెప్పగా.. దానిని ఫ్రెడెరిక్సన్ తోసిపుచ్చారు. తమకు దానిని విక్రయించడంపై ఎలాంటి ఆసక్తి లేదని తేల్చిచెప్పారు. ఇక తన ప్రతిపాదనను తిరస్కరించడంతో డెన్మార్క్ ప్రధానితో ట్రంప్ దూకుడుగా మాట్లాడారని, ఒక దశలో బెదిరింపులకు కూడా పాల్పడినట్లు అధికారులు తెలిపారు. డెన్మార్క్‌ను సుంకాలతో శిక్షిస్తామని ఈ ఫోన్‌కాల్‌లో ట్రంప్ హెచ్చరించినట్లు కథనం తెలిపింది.

# నితీష్ తనయుడు రాజకీయ అరంగేట్రం..!

బీహార్ ముఖ్యమంత్రి, జనతాదళ్ (యునైటెడ్) అధినేత నితీష్ కుమార్ ఏకైక కుమారుడు నిశాంత్ కుమార్ రాజకీయ అరంగేట్రం చేయనున్నారా? త్వరలోనే ఆయన జేడీయులో చేరనున్నారా? బీహార్ రాజకీయాల్లో ఇప్పుడు ఇదే హాట్ టాపిక్. నితీష్ కుమార్ తన కుమారుడు నిశాంత్ కుమార్‌ను రాజకీయాల్లోకి తీసుకురావాలని నిర్ణయించుకున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. హోలీ తర్వాత ఆయన అధికారికంగా రాజకీయాల్లోకి వస్తారని.. ఆ మేరకు ముహూర్తం నిర్ణయించినట్లు బీహార్ రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. నిశాంత్ కుమార్ రాజకీయాల్లోకి రావడాన్ని బీజేపీకి చెందిన మంత్రి ప్రేమ్ కుమార్ స్వాగతించారు. నిశాంత్ కుమార్ రాజకీయాల్లోకి వస్తే స్వాగతిస్తానని అన్నారు. ఇది ప్రజాస్వామ్యమని, రాజకీయాల్లోకి వచ్చే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందన్నారు. నిశాంత్ కుమార్ నవ యువకుడు.. ఆయన రాక బీహార్ అభివృద్ధికి ఊపునిస్తుందన్నారు. ఆయన రాజకీయ రంగ ప్రవేశాన్ని స్వాగతిస్తానని చెప్పారు. బీహార్ సీఎం నితీష్ కుమార్, ఆయన ధివంగత భార్య మంజు సింగ్‌ల ఏకైక కుమారుడు నిశాంత్ కుమార్.



ఆయన వయసు 38 ఏళ్లు. ప్రస్తుతం ఆయన రాజకీయాలు, టీవీ డిబేట్లు, సోషల్ మీడియాకు దూరంగా ఉంటూ వస్తున్నారు. బిర్లా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుంచి ఇంజినీరింగ్ డిగ్రీ చదివారు. జనవరి 8న, నిశాంత్ కుమార్ తన స్వస్థలమైన భక్తియార్‌పూర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో తన తండ్రితో కలిసి కనిపించాడు. ఆ సమయంలో, ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వచ్చే బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు మరోసారి JDU, తన తండ్రికి ఓటు వేయాలని కోరారు. తద్వారా రాష్ట్రంలో మళ్లీ తమ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. భక్తియార్‌పూర్‌లో జరిగిన కార్యక్రమం తర్వాత, నిశాంత్ కుమార్ రాజకీయాల్లోకి రావచ్చని జేడీయూ సీనియర్ నాయకుడు, బీహార్ మంత్రి శ్రవణ్ కుమార్ అన్నారు. ప్రస్తుత ప్రభుత్వంపై నిశాంత్‌కుమార్‌కు పూర్తి అవగాహన ఉందని, ఆయన ప్రగతిశీల యువకుడని చెప్పారు. ఆయనలాంటి ఆలోచనలు ఉన్న యువత రాజకీయాల్లోకి రావాలని అన్నారు. అదే సమయంలో.. నిశాంత్ కుమార్‌ను రాజకీయాల్లోకి తీసుకురావాలని జేడీయు పార్టీ కార్యకర్తలు చాలా కాలం నుంచి కోరుతున్నారు.

# బాధితురాలి తల్లిదండ్రులు రాజకీయాలు చేస్తున్నారు

ఆర్జీ కర్ ఆసుపత్రి బాధితురాలి తల్లిదండ్రులు రాజకీయాలు చేస్తున్నారని, పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీని అపఖ్యాతిపాలు చేయడానికి కుట్రలు చేస్తున్నారు' అని పశ్చిమ బెంగాల్ మంత్రి ఫిర్హాద్ హకీం ఆదివారం ఆరోపించారు. దీనికి ఒక రోజు ముందు కాంగ్రెస్ నాయకుడు కునాల్ ఘోష్ సైతం 'మమతా బెనర్జీ ప్రభుత్వంకు వ్యతిరేకంగా కొన్ని కుట్రలు పన్నుతున్నాయని, మమతా బెనర్జీని అపఖ్యాతి పాలు చేయాలనుకుంటున్నాయి' అని ఆరోపించారు. హకీం కూడా లేటెస్టుగా ఖండనకు దిగారు. 'ప్రజా తీర్పుతో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఎన్నికయ్యారు. ఇతరుల మాదిరి బాధాతప్తులైన ఆర్జీ కర్ హాస్పిటల్ బాధితురాలి తల్లిదండ్రులను పావులుగా ఉపయోగించుకుని కాదు'అన్నారు. కోల్‌కతా పోలీసుల నుంచి కేసును తమ చేతిలోకి తీసుకున్న సిబిఐ కేసును విచారించిందన్నారు. హకీం కోల్‌కతా మేయర్ కూడా. కొందరి స్వార్థపర శక్తుల చేతిలో పావులుగా మారిన ఆర్జీ కర్ హాస్పిటల్ బాధితురాలి తల్లిదండ్రులు రాజకీయాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. బాధితురాలి తల్లి శుక్రవారం బెంగాలీ టివి ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో 'కోల్‌కతా పోలీసులు, హాస్పిటల్ పాలకవర్గం, టిఎంసికి చెందిన ప్రజాప్రతినిధులు%%ప్రతి ఒక్కరూ ఘోర ఘటనను నొక్కివేసేందుకు, నిజం వెలుగు చూడకుండా చేసేందుకు ప్రయత్నిస్తున్నారు' అన్నారు. 2024 ఆగస్టు 9న ఆర్జీ కర్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌లోని సెమినార్ హాల్‌లో 31 ఏళ్ల పోస్ట్ గ్రాడ్యుయేట్ మెడికో అర్ధ నగ్నంగా విగతజీవి అయి లభించింది. కాగా విచారణ కోర్టు జనవరి 20న ఏకైక దోషి సంజయ్ రాయ్‌కు జీవిత ఖైదు శిక్ష విధించింది.



# చికెన్ ప్రియులకు షాకింగ్ న్యూస్..!

చికెన్ అంటే చాలా మందికి ఎంతో ఇష్టం. ప్రత్యేకంగా ఆదివారం చికెన్ లేకుండా గడపడం కొందరికి అసాధ్యం. ఇది అందుబాటులో ఉండే నాన్ వెజ్ ఆహారాల్లో అందరూ ఇష్టపడేది. కానీ చికెన్ లో కొన్ని భాగాలను తినడం మన ఆరోగ్యానికి హానికరం అని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం. చాలామంది కోడి మెడ భాగాన్ని ఎంతో ఇష్టంగా తింటుంటారు. కానీ ఈ భాగంలో కోడి శోషరస వ్యవస్థ ఉంటుంది. శోషరస వ్యవస్థ శరీరంలోని వ్యర్థాలు, బ్యాక్టీరియాలను బయటకు పంపుతుంది. ఈ విషతుల్య పదార్థాలు కోడి శరీరంలో చేరే ప్రమాదం ఉంది. ఈ భాగాన్ని తింటే, వాటిలో ఉండే హానికరమైన పదార్థాలు మన శరీరంలోకి చేరి అనారోగ్య సమస్యలను కలిగించవచ్చు. అందుకే కోడి మెడను తినకూడదు. కోడి తోక భాగం గురించి కొందరు పెద్దగా పట్టించుకోరు. కానీ ఈ భాగం చాలా హానికరమైన క్రిములు, బ్యాక్టీరియాలను కలిగి ఉంటుంది. ఈ క్రిములు తిన్న వెంటనే శరీరంపై ప్రభావం చూపకపోవచ్చు, కానీ ఆ తరువాత ఆరోగ్య సమస్యలకు కారణమవుతాయి. కాబట్టి కోడి తోక భాగాన్ని తినకుండా వదిలేయడం మంచిది. చికెన్ మెడ, తోకతో పాటు, కోడి మొప్పలు తినడం కూడా ఆరోగ్యానికి మంచిది కాదు. కోడి మొప్పల్లో ఆహారం జీర్ణమయ్యే భాగాలు ఉంటాయి. ఈ భాగంలో క్రిములు, హానికరమైన బ్యాక్టీరియా ఎక్కువగా ఉంటాయి. ఈ క్రిములు మన శరీరానికి ప్రమాదం కలిగించే అవకాశముంది. అందువల్ల కోడి మొప్పలను తినడం పూర్తిగా మానేయండి. కోడి ఊపిరితిత్తులు కూడా తినకూడని మరో భాగం. ఈ భాగంలో క్రిములు, వైరస్‌లు అధికంగా ఉంటాయి. ఇవి తింటే శరీరానికి తీవ్రమైన ఆరోగ్య సమస్యలు కలగవచ్చు. కాబట్టి ఈ భాగాన్ని తినకూడదు.

సాధారణంగా చికెన్ శరీరానికి పోషకాలను అందించగల అద్భుతమైన ఆహారం. కానీ ఏ భాగాలు తినాలి, ఏవి వద్దు అన్నదానిపై దృష్టి పెట్టి, ఆరోగ్యాన్ని కాపాడుకోవడం అవసరం.

# తేనె వల్ల జుట్టు తెల్లబడుతుందా..?



జుట్టు రంగు మెలనిన్ పిగ్మెంట్ వల్ల వస్తుంది. ఇది జుట్టు వేర్లలోని మెలనోసైట్స్ ద్వారా ఉత్పత్తి అవుతుంది. తేనెలో గ్లూకోజ్ ఆక్సిడేజ్ అనే పదార్థం ఉంది. ఇది తక్కువ స్థాయిలో హైడ్రోజన్ పెరాక్సైడ్‌ను ఉత్పత్తి చేస్తుంది. కానీ ఇది జుట్టు రంగు మార్చడానికి సరిపోదు. మనలో కొంతమంది తేనే తలపై పడితే జుట్టు తెల్లబడుతుందని నమ్ముతుంటారు. జుట్టు తెల్లబడటానికి గల అసలు కారణాలను, తేనెకు సంబంధించి ఉన్న తప్పుడు నమ్మకాలపై వైద్య నిపుణులు ఏం చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం. మన జుట్టు వేర్ల వద్ద ఉండే హేర్ ఫాలికల్స్ లో మెలనోసైట్స్ అనే కణాలు ఉంటాయి. ఈ మెలనోసైట్స్ మెలనిన్ పిగ్మెంట్‌ను ఉత్పత్తి చేస్తాయి. దీని వల్లే జుట్టుకు నల్లటి రంగు వస్తుంది. కొన్ని సందర్భాల్లో జన్యు మార్పులు లేదా వయసు ప్రభావం వల్ల మెలనిన్ ఉత్పత్తి తగ్గిపోతుంది. ఈ పరిస్థితిలో జుట్టు రంగు క్రమంగా తెల్లబడుతుంది. ఇది సహజమైన ప్రక్రియ కాగా.. తేనె వల్ల జుట్టు తెల్లబడడం అనేది శాస్త్రీయంగా అవాస్తవమని నిపుణులు తెలిపారు. తేనెలో గ్లూకోజ్ ఆక్సిడేజ్ అనే పదార్థం చాలా తక్కువ మోతాదులో ఉంటుంది. ఇది నీటితో లేదా తేమతో కలిసినప్పుడు హైడ్రోజన్ పెరాక్సైడ్‌ను ఉత్పత్తి చేస్తుంది. హైడ్రోజన్ పెరాక్సైడ్ రంగు మార్చే లక్షణాలు కలిగి ఉన్నప్పటికీ, తేనెలో ఇది చాలా తక్కువ స్థాయిలో మాత్రమే ఉంటుంది. ముఖ్యంగా తేనె నుంచి వచ్చిన హైడ్రోజన్ పెరాక్సైడ్ జుట్టు రంగును మార్చలేని స్థాయిలో ఉండటం వల్ల, తేనె వల్ల జుట్టు తెల్లబడటం అనేది అసంభవమట. తేనే వల్ల జుట్టు తెల్లబడుతుందని చెప్పడం ఒక అపోహ మాత్రమే. తేనెను తలకు రాయడం వల్ల హానికరమైన ప్రభావాలు ఉండవు. తేనెలో ఉన్న పోషకాలు తల చర్మానికి మేలు చేస్తాయని మాత్రమే శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. అంతేకాకుండా తేనెను నేరుగా తలకు రాసినప్పటికీ.. ఇది జుట్టు రంగును మార్చే శక్తిని కలిగి ఉండదు. తేనెకు సంబంధించిన శాస్త్రీయ పరిశీలనల్లో కూడా ఇలాంటి ప్రభావాలపై ఎలాంటి ఆధారాలు లేవని వైద్య నిపుణులు స్పష్టం చేశారు. తేనే వల్ల జుట్టు తెల్లబడుతుందని నమ్మి దీన్ని దూరంగా పెట్టడం సరైనది కాదు. తేనె ప్రకృతి సమృద్ధి కలిగిన అద్భుతమైన పదార్థం. ఇది ఆరోగ్యానికి, చర్మానికి ప్రయోజనకరమైన గుణాలు కలిగి ఉంది. రసాయన పదార్థాలు కలిగిన రంగులతో పోల్చితే తేనెలో ఉండే హైడ్రోజన్ పెరాక్సైడ్ చాలా తక్కువ మోతాదులో ఉంటుంది. కాబట్టి తేనెను ఉపయోగించడం వల్ల జుట్టు తెల్లబడుతుందని అనుకోవడం శాస్త్రీయంగా అవాస్తవం.

# రైస్ పాడవకుండా ఎలా ఉంచాలి..?

ఉదయాన్నే వండిన బియ్యం రాత్రి వరకు పాడవకుండా ఉంచుకోవడానికి కొన్ని చిట్కాలు పాటించాలి. ఈ చిన్న చిట్కాలు పాటించడం ద్వారా బియ్యం రుచితో పాటు తేమను కోల్పోకుండా ఉంచటానికి చాలా ఉపయోగపడుతుంది. పెద్ద వేడుకలు లేదా రోజువారీ వంటకు ఈ చిట్కాలతో అవసరం ఉంటుంది.

ఉదయాన్నే వండిన రైస్ పాడవకుండా తాజాగా ఉంచుకోవడానికి మీరు కొన్ని జాగ్రత్తలు పాటించాల్సి ఉంటుంది. ఇది పండగలు, పెళ్లిళ్లు, ఇతర వేడుకల సమయంలో ఉపయోగపడుతుంది. ఈ పద్ధతిని అనుసరించడం ద్వారా రైస్ రుచిగా ఉండడమే కాకుండా.. ఎక్కువసేపు పాడవకుండా ఉంటుంది. రూమ్ లలో అధిక వేడి కారణంగా మనం వండే రైస్ చాలా



త్వరగా పాడవుతుంది. ఉదయం వండిన రైస్ ని మధ్యాహ్నం లేదా రాత్రికి ఉపయోగించే సమయంలో అప్పటికప్పుడే తినలేని పరిస్థితి ఉంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఇది ముఖ్యంగా చాలా సమయం ముందే వండిన రైస్ కి అనుకూలంగా ఉంటుంది. రైస్ సరిగ్గా ఉడికించడానికి బియ్యం పూర్తిగా మృదువుగా ఉడికిన సమయంలో ఒక టీస్పూన్ కొబ్బరి నూనెను అందులో వేసి కలపాలి. ఇది రైస్ ని పుల్లలు పుల్లులుగా ఉండేలా చేస్తుంది.

కొబ్బరి నూనె వాసన కూడా ఉండదు. రైస్ నూనెతో మృదువుగా తయారవ్వడంతో పాటు రుచికరంగా ఉంటుంది.రైస్ ని వడగట్టిన వెంటనే అదే పాత్రలో ఉంచకూడదు. ఇలా చేస్తే వేడి కారణంగా రైస్ త్వరగా పాడవుతుంది. దీని కోసం ఒక పెద్ద పాత్ర లేదా హాట్ బాక్స్ తీసుకుని దాని లోపల శుభ్రమైన తెల్లని క్లాత్ ని వేయాలి. ఆ తర్వాత వడగట్టిన రైస్ ని క్లాత్ లో పెట్టి, బాగా మూతపెట్టాలి.

రైస్ వేడి తగ్గేంతవరకు అలాగే ఉంచితే రైస్ తాజాగా ఉంటుంది. అంతేకాకుండా ఇది వేడి కారణంగా ఉబ్బడం లేదా పాడవ్వడం జరగదు. ఈ విధానాన్ని పాటిస్తే.. రైస్ పూర్తిగా ఉడికినప్పటికీ అది తినడానికి బాగా మృదువుగా ఉంటుంది. ఇలా చేయడం వల్ల రోజువారీ ఉపయోగం మాత్రమే కాకుండా పెద్ద కార్యక్రమాల్లో కూడా ఉపయోగపడుతుంది. మీరు ప్రయత్నించి మీ కుటుంబ సభ్యులందరికీ తెలియజేయండి.

# రిపబ్లిక్ డేకి మూడు రంగులతో ఇలా కలర్‌ఫుల్ వంటలు చేయండి..

ఆగస్టు 15, రిపబ్లిక్ డే రోజున చాలా మంది మూడు రంగులతో కూడిన డ్రెస్సింగ్ ధరిస్తూ ఉంటారు. ఇది చూపరులను కూడా ఆకట్టుకుంటుంది. మరికొంత మంది అనేక రెసిపీలు తయారు చేసి సోషల్ మీడియా వేదికగా పంచుకుంటారు. ఈసారి మీరు కూడా తయారు చేసి మీ పిల్లలకు సర్‌ప్రైజ్ చేయండి. గణతంత్ర దినోత్సవం దగ్గర పడింది. ప్రతీ ఏటా జనవరి 26వ తేదీన రిపబ్లిక్ డేని ఎంతో ఘణంగా సెలబ్రేట్ చేస్తుంది ప్రభుత్వం. త్రివర్ణ పతాకాన్ని ఎగుర వేసి శుభాకాంక్షలు చెబుతారు. దేశ వ్యాప్తంగా కూడా గణతంత్ర దినోత్సవ వేడుకలు ఎంతో ఘనంగా జరుగుతాయి. చాలా వరకు ఆగస్టు 15, రిపబ్లిక్ డే రోజున చాలా మంది మూడు రంగులతో కూడిన డ్రెస్సింగ్ ధరిస్తూ ఉంటారు. ఇది చూపరులను కూడా ఆకట్టుకుంటుంది. మరికొంత మంది అనేక రెసిపీలు తయారు చేసి సోషల్ మీడియా వేదికగా పంచుకుంటారు. ఈసారి మీరు కూడా తయారు చేసి మీ పిల్లలకు సర్‌ప్రైజ్ చేయండి. మూడు రంగులతో ఎంతో కలర్ ఫుల్‌గా కనిపస్తాయి. ఇంట్లో ఉండే వాటితోనే ఈజీగా తయారు చేసుకోవచ్చు. ఏం చేయాలా అని కొంత మందికి తోచదు. అలాంటి వారికి ఈ టిప్స్ హెల్ప్ చేస్తాయి. ఇడ్లీ: ఎంతో ఈజీగా మూడు రంగులతో




కలిపి ఇడ్లీలు తయారు చేసుకోవచ్చు. తెలుపు రంగుకు సాధారణంగా వాడే ఇడ్లీ పిండి వాడవచ్చు. గ్రీన్ కలర్ కావాలంటే.. పాలకూర పేస్ట్ లేదా పచ్చి మిర్చి పేస్ట్ వాడవచ్చు. ఇక ఆరెంజ్ కలర్ కోసం.. క్యారెట్ తురుము లేదా రసాన్ని ఉపయోగించవచ్చు. ఈ మూడు రంగులతో కలిపి ఇడ్లీ తయారు చేస్తే చూడటానికి కూడా ఎంతో కలర్ ఫుల్‌గా ఉంటుంది.

దోశలు:దోశలను కూడా మూడు రంగులతో ఎంతో రుచిగా, ఆకర్షణీయంగా చేసుకోవచ్చు. పైన చెప్పినట్టే దోశల బ్యాటర్‌లో కూడా పాలకూర పేస్ట్, క్యారెట్ మిశ్రమాన్ని ఉపయోగించి మూడు రంగులతో దోశలు తయారు చేయవచ్చు. సాండ్ విచ్:సాండ్ విచ్‌ని కూడా మూడు రంగులతో ఇంట్రెస్టింగ్‌గా తయారు చేసుకోవచ్చు. ఇవి రుచిగానే కాకుండా చూడటానికి కూడా ఎంతో టెంప్టీగా ఉంటాయి. రైస్ ఐటెమ్స్:రైస్‌తో ఎన్నో రకాల వంటలు తయారు చేస్తూ ఉంటాం. ఇలానే మూడు రంగుల కాంబినేషన్‌తో రైస్ ఐటెమ్స్ కూడా తయారు చేసుకోవచ్చు. పాలకూర రైస్, క్యారెట్ రైస్, వైట్ రైస్‌గా చేయవచ్చు. స్వీట్స్: స్వీట్స్‌ని కూడా ఇదే మూడు రంగులతో ఎంతో ఆకర్షణీయంగా, నేచురల్ పదార్థాలను ఉపయోగించి తయారు చేయవచ్చు. ఇలా ఒకటి కాదు.. రెండు.. కాదు మనసు పెడితే మీలో కొత్త కలను బయటకు తీయవచ్చు.

# చికెన్, మటన్ విషయంలో జాగ్రత్త..!

చికెన్ అనేది చాలా మంది ఇష్టపడే ఆహారం, కానీ తరచుగా తీసుకోవడం ఆరోగ్యానికి ప్రమాదకరంగా మారవచ్చు. ప్రతి బ్లడ్ గ్రూపుకు అనుగుణంగా ఆహారాన్ని ఎంచుకోవడం ముఖ్యం. A బ్లడ్ గ్రూప్ వారికి మాంసం జీర్ణించడం కష్టమవుతుంది కాబట్టి వారు చికెన్ తినడాన్ని తగ్గించాలి. AB, O బ్లడ్ గ్రూప్‌ల వారు చికెన్, మటన్‌ను సమతుల్యంగా తినాలి. తరచూ చికెన్ తినడం వల్ల జీర్ణ సమస్యలు, కొలెస్ట్రాల్ వంటి ఆరోగ్య సమస్యలు వస్తాయి. అందుకే మీ బ్లడ్ గ్రూప్‌ను బట్టి ఆహార నియమాలను పాటించడం మంచిది. చికెన్ అంటే ఇష్టపడని వాళ్ళు ఉండరు. అసలు చికెన్ వండుతుంటే వచ్చే స్మెల్ కి నోరూరిపోతుంది అంతే. దీనితో చేసే రకరకాల వంటకాలకి తినకుండ అస్సలు ఉండలేము. అయితే మనం తెలుసుకోవాల్సిన ఒక విషయం ఉంది. తరచుగా చికెన్ తినడం ఆరోగ్యానికి హాని కలిగించే అవకాశాలు కూడా ఉన్నాయట. కొన్ని బ్లడ్ గ్రూప్‌ల వారికి చికెన్ తరచుగా తినడం తగ్గించడం అవసరమని నిపుణులు సూచిస్తున్నారు. మిగతా వివరాలు తెలుసుకునే ముందు మీ బ్లడ్ గ్రూప్‌కు సరిపోయే ఆహారం ఎలా నిర్ణయించుకోవాలో కూడా తెలుసుకుందాం. బ్లడ్ గ్రూప్ ప్రకారం ఆహారం మీ బ్లడ్ గ్రూప్ ఆధారంగా ఆహారం తినడం ద్వారా శరీరానికి సరైన పోషకాలు అందుతాయి. బ్లడ్ గ్రూప్‌ను అనుసరించి తినే ఆహారం శరీరానికి



వేగంగా జీర్ణం అవుతుంది. చికెన్‌కి కూడా ఇది వర్తిస్తుంది. అందరూ చికెన్, మటన్‌ను సులభంగా జీర్ణించుకోలేరు. కొన్ని బ్లడ్ గ్రూప్‌ల వారు మాంసాహారాన్ని తగ్గించాలని నిపుణులు చెబుతున్నారు. A బ్లడ్ గ్రూప్ ఉన్నవారికి రోగనిరోధక వ్యవస్థ చాలా సున్నితంగా ఉంటుంది. అందువల్ల వారు తమ ఆహారంపై ఎక్కువ శ్రద్ధ పెట్టాలి. వీరి శరీరాలు మాంసాన్ని సులభంగా జీర్ణించలేవు. చికెన్, మటన్ వంటి ఆహారాలను వీరు తక్కువగా తినడం మంచిది. వీరి ఆహారంలో పచ్చి కూరగాయలు, వివిధ రకాల పప్పులు వంటివి ఉండాలి. చికెన్ తరచుగా తినడం వల్ల కొందరికి జీర్ణ సమస్యలు, అధిక కొలెస్ట్రాల్, ఇతర ఆరోగ్య సమస్యలు ఎదురయ్యే అవకాశాలు ఉన్నాయి. అందుకే మీ బ్లడ్ గ్రూప్‌ను బట్టి ఆహార నియమాలను పాటించడం అవసరం. మీ బ్లడ్ గ్రూప్‌కు సరిపడే ఆహారాన్ని ఎంచుకోవడం మీ ఆరోగ్యానికి మంచిది. బ్లడ్ గ్రూప్‌ను బట్టి ఆహార నియమాలను పాటించడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనాన్ని పొందవచ్చు.

# అంతరిక్షం నుంచి మహాకుంభ మేళా.. కళకళలాడుతున్న ప్రయాగ్‌రాజ్..



ఉత్తరప్రదేశ్‌లో జరిగే మహా కుంభమేళాకు భక్తులు పోటెత్తుతున్నారు. దీంతో ప్రయాగ్‌రాజ్ కళకళలాడుతుంది. 45 రోజుల పాటు జరిగే కుంభమేళాలో దాదాపు 40 కోట్ల మంది పాల్గొంటారని అధికారుల అంచనా. ఇందు కోసం ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం భారీ ఎత్తున్న ఏర్పాట్లు చేసింది. టెంట్ సిటీని నిర్మించి భక్తులకు వసతి సదుపాయం కల్పించింది. సాధువుల నుంచి సామాన్యుల దాకా టెంట్లలో ఉంటున్నారు. అయితే ఇందుకు సంబంధించి కొన్ని చిత్రాలను భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో తాజాగా విడుదల చేసింది. స్పేస్ సెంటర్ నుంచి కుంభమేళా ఏరియాను ఉపగ్రహాలు తీసిన ఫొటోలను సోషల్ మీడియాలో పోస్టు ఇస్రో చేసింది. ఇందులో భారతదేశ పటం కనిపించడం విశేషం. మహాకుంభ మేళాకు సంబంధించిన ఏర్పాట్లు చేయకముందు, చేసిన తర్వాత తీసిన ఫొటోలను ఇస్రో షేర్ చేసింది. గతేడాది ఏప్రిల్ లో ఈ ఏరియా నిర్మానుష్యంగా, బీడు భూములను తలపించేలా కనిపించింది. డిసెంబర్ 22న తీసిన ఫొటోలలో ఈ ప్రాంతంలో నిర్మాణాలు ప్రత్యక్షమయ్యాయి. టెంట్ల నిర్మాణం గత డిసెంబర్ లోనే మొదలైంది. తాత్కాలికంగా శివాలయ పార్కును కూడా అధికారులు ఏర్పాటు చేశారు. ఇందులో భారతదేశ పటం కనిపించడం విశేషం. ఈ నెల 10న తీసిన ఫొటోలలో మహాకుంభ్ నగర్ లో నిర్మాణాలు భారీగా పెరిగిపోవడం చూడొచ్చు. కాగా, మహా కుంభమేళా సంక్రాంతి రోజున ప్రారంభమైంది. ఫిబ్రవరి 26వ తేదీన మహాశివరాత్రితో ఈ మహా కుంభమేళా ముగుస్తుంది. 45 రోజులపాటు సాగనున్న ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి హాజరయ్యే భక్తుల సంఖ్య 50 కోట్లు దాటుతుందని యూపీ సర్కార్ అంచనా వేస్తోంది. ఇక మహా కుంభమేళాలలో హెల్త్‌కేర్‌కు అధిక ప్రాధాన్యత ఇచ్చారు. వంద బెడ్లతో సెంట్రల్ ఆస్పత్రిని సెటప్ చేశారు. రెండు 20 పడకల సబ్ సెంటర్ ఆస్పత్రులను, 25 ఫస్ట్ ఎయిడ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇక కుంభమేళా ప్రాంతంలో 125 అంబులెన్సులు అందుబాటో ఉంటాయి. సుమారు లక్షా 60 వేల టెంట్లను ఏర్పాటు చేశారు. లక్షా 50 వేల టెయిలెట్లను నిర్మించారు. దాదాపు 15వేల మంది శానిటేసన్ వర్కర్లు పనిచేయనున్నారు. 1250 కిలోమీటర్ల దూరం పైప్‌లైన్ వేశారు. 67 వేల ఎల్ఈడీ లైట్లు, రెండు వేల సోలార్ లైట్లు, మూడు లక్షల వృక్షాలను ఏర్పాటు చేశారు.

# ఆకులతోనూ మేలే..



.బీట్‌రూట్ ఆరోగ్యానికి చాలా మంచిదని అందరికీ తెలుసు. అయితే దీని ఆకులు కూడా ఆరోగ్యానికి మేలని నిపుణులు చెబుతున్నారు. బీట్‌రూట్ ఆకులలో శరీరానికి అవసరమైన విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి చాలా అద్భుతంగా పని చేస్తాయి. బీట్‌రూట్ ఆకులను తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలేంటో తెలుసుకుందాం. బీట్‌రూట్ ఆకులలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. బీట్‌రూట్ ఆకులలో నైట్రస్ ఉంటుంది. ఇది శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్, ఆక్సిజన్ స్థాయిలను నిర్వహించడానికి సహాయపడుతుంది. ఇది రక్తపోటును అదుపులో ఉంచుతుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఈ ఆకులలో యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే హాని నుండి చర్మాన్ని కాపాడతాయి. యాంటీఆక్సిడెంట్‌లతో పాటు అవసరమైన విటమిన్లు కూడా ఉంటాయి. ఈ పోషకాలు కొల్లాజెన్‌ను పెంచడం ద్వారా చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి.

బీట్‌రూట్ ఆకుల రుచి తీపిగా ఉంటుంది.. కాబట్టి జ్యూస్ చేసుకుని తాగవచ్చు లేక కర్రీగా కూడా చేసుకోవచ్చు. అదీకాకపోతే పకోడా కూడా తయారు చేసుకోవచ్చు.




# హైప్ పెంచేస్తున్న సుధీర్ బాబు సూపర్ న్యాచురల్ థ్రిల్లర్ జటాధర లుక్

టాలీవుడ్ యాక్టర్ నవ దళపతి సుధీర్ బాబు నటిస్తోన్న తాజా ప్రాజెక్ట్ జటాధర  తెలుగు, హిందీ బైలింగ్యువల్ ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ చిత్రం ప్రీ ప్రొడక్షన్ దశలో ఉంది. రిపబ్లిక్ డే సందర్భంగా వెంకట్ కల్యాణ్ కథనందిస్తూ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాకు సంబంధించిన పోస్టర్‌ను షేర్ చేశారు. పాపులర్ జీ స్టూడియోస్ ఈ ప్రాజెక్టులో భాగస్వామ్యం కానుంది. యాక్షన్‌తో నిండిన, ఉత్కంఠభరితమైన సన్నివేశాలతో సాగే జటాధార మీ మనసును కదిలించబోతుంది. షూటింగ్ ఫిబ్రవరిలో ప్రారంభమవుతుంది. అంటూ రిపబ్లిక్ డే సందర్భంగా అప్‌డేట్ అందించారు మేకర్స్. అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ అందించే నిర్మాణ విలువలతో సినిమా ఉండబోతున్నట్టు తాజా లుక్ చెప్పకనే చెబుతోంది. సూపర్ న్యాచురల్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ సినిమా షూటింగ్ త్వరలోనే మొదలు కానుంది. ఈ చిత్రాన్ని శివన్ నారంగ్, ప్రేర్నా అరోరా, నిఖిల్ నందా, ఉజ్వల్ ఆనంద్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. గతేడాది హరోం హర, మా నాన్న సూపర్ హీరో సినిమాలో ప్రేక్షకుల ముందుకొచ్చాడు సుధీర్ బాబు. ఈ సారి రూటు మార్చి సూపర్ న్యాచురల్ థ్రిల్లర్‌తో రాబోతుండటంతో ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ పెరిగిపోతుంది.




# 'దళపతి 69' నుంచి విజయ్ సెకండ్ లుక్ రిలీజ్

తమిళ సూపర్ స్టార్ దళపతి విజయ్ మరికొన్ని రోజుల్లో సినిమాలు దూరమవుతున్న విషయం తెలిసిందే. గత ఏడాది రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చిన విజయ్ తమిళ వెట్రి కళగం అనే పార్టీని స్థాపించాడు. ఇక నుంచి తాను పూర్తిగా రాజకీయల్లోనే ఉంటానని.. ఇదే తన చివరి చిత్రం అంటూ దళపతి69 ప్రాజెక్ట్‌ను ప్రారంభించాడు. జన నాయగన్ (ప్రజల నాయకుడు) అనే టైటిల్‌తో వస్తున్న ఈ ప్రాజెక్ట్‌ను కార్తీ (ఖాకీ) సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న హెచ్.వినోద్ దర్శకత్వం వహించబోతున్నాడు. రిపబ్లిక్ డే కానుకగా ఈరోజు ఉదయం చిత్రం నుంచి ఫస్ట్ లుక్‌తో పాటు టైటిల్‌ను రివీల్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా మూవీ నుంచి విజయ్ సెకండ్ లుక్ పోస్టర్‌ను వదిలారు. కొరడా పట్టుకుని ఉన్న విజయ్ లుక్ ప్రస్తుతం వైరల్‌గా మారింది. ఈ చిత్రానికి అనిరుధ్ సంగీతం అందించనుండగా.. కన్నడ టాప్ బ్యానర్ కేవీఎన్ ప్రొడక్షన్ ఈ మూవీని నిర్మించనుంది. ప్రేమలు ఫేమ్ మమితా బైజు ఈ సినిమాలో కథానాయికగా నటిస్తుంది. ఈ సినిమాను అక్టోబర్ 2025న వరల్డ్ వైడ్‌గా ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం వెల్లడించింది.





# హిట్-3 లుక్‌తో నాని

గతేడాది సరిపోదా శనివారం సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు నాని  ఈ స్టార్ యాక్టర్ నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి హిట్ ఫ్రాంఛైజీ హిట్ 3  ఇప్పటికే శైలేష్ కొలను దర్శకత్వంలో వచ్చిన హిట్, హిట్-2 చిత్రాలు సూపర్ హిట్‌గా నిలిచాయి. ఇక హిట్ 3 కోసం అర్జున్ సర్కార్ డ్యూటీలో చేరిపోయాడు.. అంటూ మేకర్స్ నాని పాత్రపై స్నీక్ పీక్ అందిస్తూ గ్లింప్స్ విడుదల చేశారని తెలిసిందే. మంచు పర్వతాల మధ్య కారుతో దూసుకుపోతున్న హిట్ ఆఫీసర్‌ని ఇద్దరు పోలీస్ ఆఫీసర్లు ఛేజ్ చేస్తున్న సన్నివేశాలు హైప్ పెంచేస్తున్నాయి. భారతదేశం, భారతీయుల అమర స్ఫూర్తికి వందనం. హిట్ టీం తరపున గణతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు. %ఎ×% 3 2025 మే 1న ప్రపంచవ్యాప్తంగా సినిమా థియేటర్లలోకి వస్తోందని తెలియజేస్తూ కొత్త లుక్ విడుదల చేశారు. నాని గన్ పట్టుకొని సెల్యూట్ చేస్తున్న పోస్టర్ నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రాన్ని వాల్‌పోస్టర్ సినిమా, నాని హోం బ్యానర్ యునానిమస్ ప్రొడక్షన్స్ పై ప్రశాంతి త్రిపురనేని తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే హిట్ ఆఫీసర్ అర్జున్ సర్కార్‌గా నాని సిగార్ తాగుతూ, రక్తపు చేతులతో కారు నడుపుతూ, మరోవైపు గొడ్డలితో స్టైలిష్‌గా కనిపిస్తూ సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాడు నాని. ఈ చిత్రానికి మిక్కీ జె మేయర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

# మనదే ఇదంతా.. రవితేజ 'మాస్ జాతర' గ్లింప్స్ రిలీజ్

మాస్ మహరాజా రవితేజ హీరోగా భాను భోగవరపు దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'మాస్ జాతర'. 'మనదే ఇదంతా' ట్యాగ్‌లైన్. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. శ్రీలీల కథానాయికగా కనిపించనున్న ఈ చిత్రం మే 9న థియేటర్‌లలో సందడి చేయనుంది. నేడు రవితేజ పుట్టినరోజు. ఈ సందర్భంగా ఆయనకు చిత్రబృందం శుభాకాంక్షలు తెలుపుతూ.. 'మాస్ జాతర' అంటూ గ్లింప్స్ రిలీజ్ చేశారు. టైటిల్‌కు తగినట్లుగానే మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఉంది ఈ గ్లింప్స్. చాలా రోజుల తర్వాత పాత రవితేజ కనిపించబోతున్నాడని.. రవితేజ అభిమానులు కోరుకునే అన్ని అంశాలుంటాయని చిత్రబృందం తెలిపింది. ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతాన్నందిస్తున్నారు.






# నాగ చైతన్య 'తండేల్' ట్రైలర్ వచ్చేది అప్పుడే.!

టాలీవుడ్ నటుడు అక్కినేని నాగ చైతన్య ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం తండేల్ మలయాళీ బ్యూటీ సాయి పల్లవి కథనాయికగా నటిస్తుండగా.. చందు మొండేటి దర్శకత్వం వహిస్తున్నాడు. గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై అల్లు అరవింద్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఫిబ్రవరి 07న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్ నిర్వహిస్తుంది చిత్రబృందం. తాజాగా తండేల్ ట్రైలర్ అప్‌డేట్‌ను ఇచ్చారు మేకర్స్. ఈ సినిమా ట్రైలర్‌ను జనవరి 28న విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది. ఈ సినిమా విషయానికి వస్తే.. బతుకుదెరువు కోసం గుజరాత్‌లోని వీరవల్‌కు వెళ్లిన నాగ చైతన్య సముద్రవేట చేస్తూ పాకిస్థాన్ కోస్టుగార్డులకు చిక్కుతాడు. అయితే పాకిస్థాన్ జైలు నుంచి అతడు ఎలా బయటపడ్డాడు అనే స్టోరీతో ఈ సినిమా రానుంది. ఇక ఇందులోనే కొంచెం ప్రేమ కథ, దేశభక్తి అంశాలు జోడించి కమర్షియల్ గా తెరకెక్కిస్తున్నారు మేకర్స్.



# 12 ఏండ్లకి థియేటర్లో.. విశాల్ 'మదగజరాజ' ట్రైలర్ రిలీజ్

తమిళ కథానాయకుడు విశాల్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'మదగజరాజ'. ఖుష్బూ భర్త, దర్శకుడు సుందర్ సీ ఈ సినిమాకు దర్శకత్వం వహించాడు. 2012లో షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం 12 ఏండ్ల తర్వాత రీసెంట్‌గా తమిళంలో విడుదలైన విషయం తెలిసిందే. ఇప్పటికే తమిళంలో హౌజ్‌ఫుల్ కలెక్షన్స్‌తో దూసుకుపోతుంది ఈ చిత్రం. ఈ నేపథ్యంలోనే తెలుగులో విడుదల చేస్తున్నారు మేకర్స్. జనవరి 31న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా తెలుగు ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. విశాల్‌తో పాటు సంతానం పండించిన కామెడీతో ఉన్న ఈ ట్రైలర్‌ను ప్రస్తుతం ఆకట్టుకుంటుంది.



# విజయ్ సేతుపతితో ఆ యంగ్ హీరో సినిమా

విజయ్ సేతుపతికి పాన్ ఇండియా లెవల్లో ఓ రేంజ్ క్రేజ్ ఉందన్న సంగతి తెలిసిందే. ఒకప్పుడు దుబాయ్ లో అకౌంటెంట్.. కానీ ఇప్పుడు సౌత్ ఇండస్ట్రీలో స్టార్ హీరో. విభిన్నమైన కంటెంట్ కథలను ఎంచుకుంటూ తమకంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు విజయ్. హీరోగానే కాకుండా విలన్ పాత్రలలోనూ అదరగొట్టేసాడు. ఇటీవల మహారాజా సినిమాతో మరో బారీ విజయాన్ని అందుకున్నాడు. అయితే ఇప్పుడు మరో కొత్త సినిమా చిత్రీకరణలో బిజీగా ఉన్నాడు. ఇదిలా ఉంటే.. కోలీవుడ్ యంగ్ హీరో విజయ్ సేతుపతితో సినిమా చేయాలని ఉందంటూ తన మనసులోని మాటను బయటపెట్టాడు. ప్రస్తుతం ఈ విషయం సినీ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఆ హీరో మరెవరో కాదు.. ట్రూ లవర్ మూవీతో తెలుగులోనూ పాపులర్ అయిన కోలీవుడ్ యంగ్ హీరో మణికందన్. మణికందన్ నటించిన 'కుడుంబస్థాన్' చిత్రం ప్రస్తుతం థియేటర్లలో విజయవంతంగా రన్ అవుతుంది. రాజేశ్వర్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. ఈ చిత్రంలో నటి సాన్వి మేఘనతో పాటు మణికందన్, గురు సోమసుందరం, ఆర్ సుందర్రాజన్ ప్రధాన పాత్రలు పోషించారు. మిడిల్ క్లాస్ కుర్రాడి జీవితాన్ని కామెడీగా చూపించారని సినిమా చూసిన అభిమానులు అంటున్నారు. సినీ పరిశ్రమలో రేడియో జాకీగా ఎంట్రీ ఇచ్చిన మణికందన్, చిన్న చిన్న పాత్రల్లో నటిస్తూనే స్క్రీన్‌ప్లే, కథలు, డైలాగ్‌లు రాయడంపై కూడా దృష్టి పెట్టాడు. విజయ్ సేతుపతి నటించిన ప్రధాన్ ఉమ్ పరి ప్రఘుమ్ , 8 బుల్లెట్లతో తమిళ అభిమానుల దృష్టిని కొంతవరకు ఆకర్షించిన నటుడు మణికందన్. ఆ తర్వాత విజయ్ సేతుపతి, మాధవన్ నటించిన విక్రమ్ వేద సినిమాలో చిన్న పాత్ర పోషించాడు. ఈ సినిమాలో నటించడమే కాకుండా సినిమాకు డైలాగ్స్ రాసి అభిమానులను ఆశ్చర్యపరిచాడు మణికందన్. ఆ తర్వాత బా.రంజిత్ దర్శకత్వం వహించిన కాలాలో రజనీ కొడుకుగా నటించి కోలీవుడ్ సినీ అభిమానుల గుండెల్లో మణికందన్ స్థానం సంపాదించుకున్నాడు. ఆ సినిమా తర్వాత చిల్లుక్కరుపట్టి, ఏలే వంటి సినిమాల్లో నటించి ఫేమస్ అయ్యాడు. మణికందన్ నటించిన 'లవర్' చిత్రం గతేడాది ఫిబ్రవరిలో విడుదలైంది. ఈ సినిమా విడుదలై యూత్‌లో మంచి రెస్పాన్స్‌ని అందుకుంది. ప్రస్తుతం జరుగుతున్న ప్రేమ నేపథ్యంలో ఈ సినిమా రూపొందింది. ఇదిలా ఉంటే.. మణికందన్ ఓ సినిమాకు దర్శకత్వం వహించబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఫిల్మ్ సర్కిల్స్ లో వినిపిస్తున్న సమాచారం ప్రకారం.. మణికందన్ తన సినిమా కథను హీరో విజయ్ సేతుపతికి వివరించినట్లు టాక్.



# సింహాన్ని లాక్ చేసిన రాజమౌళి.. ఎస్ఎస్ఎంబి29 ప్రాజెక్ట్ షూరు!

టాలీవుడ్ దర్శక దిగ్గజం ఎస్.ఎస్ రాజమౌళి, సూపర్ స్టార్ మహేశ్ బాబు కాంబోలో ఒక సినిమా రానున్న విషయం తెలిసిందే. ఎస్ఎస్ఎంబి29 అంటూ వస్తున్న ఈ ప్రాజెక్ట్ ఎప్పుడు పట్టాలెక్కుతుందా అని అటు బాబు ఫ్యాన్స్‌తో పాటు మూవీ లవర్స్ తెగ ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే పూజ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటుంది. ఈ నేపథ్యంలో మూవీ నుంచి సాలిడ్ అప్‌డేట్‌ను పంచుకున్నారు దర్శకుడు రాజమౌళి. ఈ మూవీ షూటింగ్ స్టార్ట్ అయినట్లు చెబుతూ.. ఒక వీడియోను విడుదల చేశాడు రాజమౌళి. ఈ వీడియోలో సింహాన్ని (మహేశ్ బాబుని) ఎటు వెళ్లకుండా బోన్‌లో లాక్ చేసినట్లు పాస్‌పోర్ట్ చూపిస్తున్న వీడియో విడుదల చేశారు. దీనికి 'క్యాప్చర్' అనే క్యాప్షన్ పెట్టారు. అయితే ఈ వీడియోతొ తాజాగా ఈ మూవీ పట్టాలెక్కబోతున్నట్లు తెలుస్తుంది. అయితే ఈ సినిమాలో ప్రియాంక చోప్రా కథానాయికగా ఫిక్స్ అయినట్లు తన పోస్ట్‌తో ఖరారు చేసింది. మరోవైపు ఈ వీడియోపై మహేశ్ బాబు, ప్రియాంక చోప్రా స్పందించారు. మహేశ్ బాబు స్పందిస్తూ.. ఒక్కసారి కమిట్ అయితే నా మాట నేనే వినను పోకిరిలోని డైలాగ్‌ను కామెంట్ చేశారు. ప్రియాంకచోప్రా స్పందిస్తూ.. ఫైనల్లీ అంటూ రాసుకోచ్చింది. అడ్వెంచర్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమా అమెజాన్ అడవుల నేపథ్యంలో సాగే కథతో వస్తుంది.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332